కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 14, మార్చి 2025 16 పేజీలు

## పంచాయతీ విధులను పకడ్బందీగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

16లో..

# ఏసీబీలో లీకు వీరులు




2 లో..

## రేంజ్ పరిధిలో దాడులు.. కరీంనగర్ లో కంటితుడుపే

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: అవినీతి అధికారులకు ఆ శాఖ పేరు చెప్తే వెన్నులో వణుకు పుడుతుంది...భయం గుప్పెట్లో బతికేస్తుంటారు కానీ కరీంనగర్ జిల్లాలో మాత్రం అందుకు భిన్నంగా విచిత్రమైన వాతావరణం కనిపిస్తుంది.కాసులు లేనిదే కనికరం చూపని కరీంనగర్ ప్రభుత్వ అధికారులు అవినీతి నిరోధక శాఖ అధికారులకు మాత్రం కానరావడం లేదు. అసలు అవినీతి నిరోధక శాఖ అధికారులు మాకు సమాచారం ఇవ్వకుండా మా కార్యాలయం వైపు కన్నెత్తి కూడా చూడరని అధికారులు చెప్పడం అనుమానాలకు తావిస్తుంది. ఎసిబి(అవినీతి నిరోధక శాఖ)లో లీక్ వీరుల పుణ్యమా అని కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ శాఖ అధికారులు అందిన కాడికి దోచుకుంటున్నారు.అవినీతి అధికారుల భరతం పట్టే శాఖలో కొందరు సిబ్బంది అవినీతికి పాల్పడుతుండటంతో వల్లే లీకు వీరుల వ్యవహారం బయటపడిందని తెలుస్తుంది.

# ఆ ఊరికి ఏమైందో.. వరుస మరణాలతో.. బీతిల్లిన గ్రామస్తులు..

16లో..



# మార్చి 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు.



2 లో..

### కీడు సోకిందని ఊరు విడిచారు.. దీపం వెలుగించలేదు.. పొయ్యి అంటించలేదు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాలలో మొదటి వరుసలో నిలిచిన భారతదేశంలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం అవదులు దాటి, నింగిలోకి వెళ్లి పరిశోదనలు జరిపి, తిరిగి భూమికి వస్తున్న ఈ రోజుల్లో.. ఇంక మూఢ నమ్మకాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు అనేక అంశాలతో పల్లెల్లో ప్రజలు ఇంక సతమతమవుతునే ఉన్నారు. ఇక్కడ అక్షరాల అదే జరిగింది. పాపం.. ఆ ఊరికి ఏమైందో...? గత రెండు మాసాలుగా వరుస మరణాలతో గ్రామంలో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఒక ఇంటిలో ఒకరు అనారోగ్యంతో మృతి చెంది దశదిన కర్మ వెళ్లకముందే మరో ఇంట్లో ప్రమాదాలలో కొందరు, గుండెపోటుతో ఇంకొందరు, చేజేతులారా మరికొందరు ఆత్మహత్యలు ఇలా వరుస మరణాలతో 60రోజుల్లో 13మంది మృతి చెందిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మారుమూల గ్రామమైన విలాసాగర్‌లో..

# ఏసీబీలో లీకు వీరులు

మొదటి పేజి తరువాయి..

గడిచిన సంవత్సర కాలంగా కరీంనగర్ జిల్లాలో అవినీతి నిరోధక శాఖ చేసిన దాడులు నామమాత్రంగా ఉండటమే అందుకు నిదర్శనం.. ఒకవేళ దాడులు చేయాల్సి వచ్చిన ముందస్తుగా కార్యాలయం నుంచి సమాచారం బయటకు పొక్కడంతో అవినీతి అధికారులు దొరకకుండా తప్పించుకుంటున్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ కార్యాలయల్లో అవినీతి కంపు కొడుతుంది...లంచం లేనిదే పనిచేయడానికి కొంతమంది అధికారులు ఇష్టపడడం లేదు...ఈ విషయంలో ఎన్ని ఫిర్యాదులు అందిన సంబంధిత శాఖలో ఉన్న లీక్ వీరుల కారణంగా దాడులు చేసిన పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు..సమాచారం గోప్యంగా ఉంచి అవినీతి అధికారుల అంతు చూడాల్సిన అధికారులే ముందస్తు సమాచారం బయటకు అందించడంతో మరింత అవినీతి పెరిగిపోతుంది..

అసలు ఎసిబి శాఖలో ఏం జరుగుతుంది.ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఒత్తిడి గురిచేయకుండా, అధికారులు పనిచేయాల్సి ఉన్నప్పటికీ కేవలం లంచాల ఇస్తేనే ఫైల్స్ కదిలే పరిస్థితులు మాత్రం జిల్లాలో నెలకొన్నాయి. ఇంత జరుగుతున్న ఆ శాఖ ఉన్నతాధికారులు మాత్రం ఈ విషయాలపై స్పందించడం లేదు. అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు...

జగిత్యాల జిల్లాలో ఒక పోలీస్ అధికారి దాడుల విషయం తెలిసి గోడ దూకి పరారైన విషయం తెలిసిందే. ఏళ్ల తరబడి ఆర్థిక నేరాలకు పాల్పడి ఈ మధ్యకాలంలో జైల్ పాలయిన అధికారులు కూడా పోలీస్ విచారణలో ఎసిబి శాఖ దృష్టి సరించకపోవడంపై ముందస్తు సమాచారం వస్తుందని చెప్పినట్లు సమాచారం.

రెండు మూడు సందర్భాల్లో రెడ్ హ్యాండెడ్ కేసులో చివరి నిమిషంలో అవినీతి అధికారులు తప్పించుకోవడం వెనక సమాచారం లీకవ్వడమే కారణమని స్పష్టంగా తెలుస్తోంది.

**సమాచారం ఇవ్వని అధికారులు:**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉన్న ఎసిబి కార్యాలయానికి ఎన్నిసార్లు సమాచారం కోసం వెళ్లిన నిరాశే ఎదురవుతుంది...ఎందుకంటే అధికారులు అక్కడ అందుబాటులో ఉండరు...ఫోన్ చేస్తే సమాచారం వాట్సాప్ లో పంపిస్తామని చెప్తూ కాలం వెళ్ళబుచ్చడంలో వారికి వారే సాటి.అవినీతి అధికారుల భరతం పట్టే ఆ శాఖలో లీక్ వీరులు ఎవరో అడిగేందుకు అధికారులు అందుబాటులో ఉండరు.పోలీస్ శాఖలో పనిచేసి లూప్ లైన్ లో పనిచేసేందుకు ఎసిబిలో చేరే అధికారులు సొంత శాఖ అధికారుల పట్ల మమకారం చూపడం వల్లే ఇతర శాఖ సిబ్బందిపై దాడులు చేస్తారని మాతృ శాఖ పై మక్కువ వీడితే రోజుకొక పోలీస్ కటకటాల్లోకి పోతారన్న సంగతి అందరికి తెలిసిందే.ఇప్పటికైనా అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారిస్తే నిజానిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.....

# ఆ ఊరికి ఏమైందో.. వరుస మరణాలతో.. బీతిల్లిన గ్రామస్తులు..







మొదటి పేజి తరువాయి..

జరుగుతున్న సంఘటనలతో బీతిల్లిన గ్రామస్తులు గురువారం సూర్యోదయం కాకముందే.. గ్రామంలో ఉన్న 300పై చిలుకు ఇండ్లలో 1300మంది ప్రజలు, పశువులతో సైతం ఇళ్లకు తాళాలు వేసి, ఊరుబయటకు వెళ్లిపోయి, అక్కడనే వందకుపైగా మేకలను, గొర్రెలను, వందల సంఖ్యలో కోళ్లను క్షుద్రదేవతలకు బలి ఇచ్చి వంటవార్పు చేసి, స్నానాలు అచారించి, భోజనాలు ముగించుకుని, అక్కడికే పౌల్ట్రీ కోళ్ల వ్యాన్లు రావడం విశేషం. రాత్రి 7గంటల సమయంలో గ్రామంలోకి అడుగుపెట్టిన సంఘటన హుజురాబాద్ డివిజన్‌లో సంచలనం రేపింది. విలాసాగర్ గ్రామంలో అన్ని కులవృత్తులవారు, వారి వృత్తులతో పాటు వ్యవసాయం జీవనాదారంగా చేసుకుని జీవిస్తు ఉంటారు. ముఖ్యంగా హుజురాబాద్ డివిజన్‌తో పాటు పరిసర ప్రాంతాలలో ఇండ్లు నిర్మించుకునే వారికి నాణ్యమైన మానేరు నది ఇసుక సంవత్సరం పొడవున 150కి పైగా ట్రాక్టర్లు నిత్యం అన్ని వర్గాల ప్రజలకు చేరవేస్తుంటాయి. ట్రాక్టర్ల యజమానులకు సైతం గడిచిన 40 సంవత్సరాల చరిత్రలో ఊరుమొత్తం ఇసుక రవాణాను నిలిపివేసిన సంఘటన అటు పోలీస్ శాఖను, ఇటు రెవెన్యూ శాఖను, భూగర్భ గనుల శాఖ అధికారులను విస్మయాన్ని గురిచేసింది. ఈ సంఘటనపై గ్రామంలోని పలువురిని ప్రభాతవార్త ప్రశ్నించగా.. గ్రామంలో వరుసగా జరుగుతున్న మరణాలతో, గ్రామంలోని పలు కులాల పెద్ద మనుషులు, వేద బ్రాహ్మణులను సంప్రదించగా, మరుస మరణాలు, ఊరికి పట్టిన కీడు పోవాలంటే ఎలాంటి శాంతి చర్యలు చేపట్టాలని సంప్రదించగా, ఇలాంటి కీడు సోకిన గ్రామాలలో ఊరిలోని గ్రామస్తులంతా సూర్యోదయం కాకముందే ఇంటిలోని దీపాలు అర్పివేసి, ఇంటిలో పొయ్యి వెలిగించకుండా ఇండ్లకు తాళాలు వేసి, ఇంటిల్లిపాది పిల్ల, పాపలతో సాయంత్రం సూర్యస్తమయం అయ్యేవరకు ఊరిబయటనే వంటవార్పు చేసుకుని, అక్కడే భోజనాలు చేసి, రాత్రి పొద్దుపోయాక ఇండ్లకు చేరాలని పండితులు సూచించినట్లు గ్రామస్తులు తెలిపారు. దీనితో ఊరికి సోకిన కీడు ఉపశమనం కావడానికి ఊరిలోని అన్ని కులాల ప్రజలు ఒక నిర్ణయాత్మకంగా ఆలోచనలు చేసి, ఊరిలోని అన్ని ఇండ్లకు తాళాలు వేసి ఊరుబయటకు వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఎదిఏమైనప్పటికి ఇంక గ్రామాలలో క్షుద్రపూజలు, చేతబడులు, ఎత్తిపోతలు, దించిపోతలు లాంటి మూడ నమ్మకాలు ప్రజల్లో బలంగానే నాటుకుని ఉన్నాయి. గ్రామాలలోని ప్రజలకు దైవికంగా, పూజలు, శాంతి హోమాలు, శాస్త్రీయ కోణంలో ముందుడుగు వెయడానికి ప్రభుత్వాలు ప్రయత్నించవల్సిన అవసరం ఎంతైన ఉంది.

# ఒలింపియాడ్‌లో హార్వెస్ట్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 13, ప్రభాత వార్త:**



దేశవ్యాప్తంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో రెండు దఫాలుగా నిర్వహించే జూనియర్ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో తమ విద్యార్థినీ, విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్స్ సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్ తెలిపారు.విద్యార్థినీ, విద్యార్థులు గణిత శాస్త్రంలో ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతీయేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఎడ్యుకేషన్ వారు రెండు దఫాలుగా పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు. మొదటి లెవల్ గత ఆగష్టులో నిర్వహించగా తమ విద్యార్థినీ, విద్యార్థులు 42మంది రెండవ లెవల్కు ఎంపికయ్యారని , రెండవ లెవల్ ఫిబ్రవరి 2వ తారీఖున నిర్వహించగా తమ విద్యార్థినీ, విద్యార్థులు 8మంది ఉత్తమ ప్రతిభకనబరచి గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ సాధించి జె.ఎం.ఓ అవార్డ్ పొందడం జరిగిందన్నారు. గోల్డ్ మెడల్ ఈషాసింగ్ సాధించగా, అర్జున్ మరియు కృష్ణసుచేత్ యాదవ్ సిల్వర్ మెడల్స్, వీరితోపాటు అభిరామ్ సుశాల్, లలిత్, హర్షవర్ధన్, నిరుపమ్, కార్తీక లు కన్సోలేషన్ ప్రైజ్లు సాధించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను గురువారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్ , ప్రిన్సిపల్ ఆర్.పార్వతీ రెడ్డి , ట్రాఫిక్ సి.ఐ మోహన్ బాబు , విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని ఫలితాలు సాధించాలని అభిలషించారు.

# గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు

**క్రైమ్ ఖమ్మం మార్చి 13 ప్రభాతవార్త**



గ్రామీణ మండల పట్టణ ప్రాంతాల్లో నేడు శుక్రవారం హోలీ సందర్భంగా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు హెచ్చరించారు, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి గురువారం ఈ ప్రకటన ఆయన చేశారు, జిల్లా వ్యాప్తంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్టివ్ ఆంక్షలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు, ఈ పండుగ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రోడ్లపై అంతరాయం కలిగించొద్దని సూచించారు, ఎవరైనా వాహనాలపై గుంపులు గుంపులుగా తిరుగుతూ పరిచయం వ్యక్తులపై రంగులు చల్లడం మంచి పద్ధతి కాదని వివరించారు, వాహనాలు రాకపోకల సమయాల్లో వెళ్లే వారిపై అలాంటివారు అనుమతులు లేకుండా బలవంతంగా రంగులు చల్ల వద్దని కోరారు, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడంతో పాటు శాంతి భద్రతలకు కలగకుండా చూసుకోవాలన్నారు, హోలీ పురస్కరించుకొని ఈనెల 14 ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు పాటించాలన్నారు, ప్రధాన కూడళ్ళ వద్ద విస్తృత బందోబస్తు ముమ్మరపెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామన్నారు, సాగర్ ప్రధాన కాలువ మున్నేరు రిజర్వాయర్ల వద్ద పోలీస్ బందోబస్తు వినియోగించాలని అధికారులకు ఆదేశించారు,

**నేడు మద్యం విక్రయాలు నిషేధం**

ప్రభుత్వ నిబంధనలు పురస్కరించుకొని, హోలీ పండుగ రోజున మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఉత్తర్వులు జారీ చేశారు, శుక్రవారం 14వ తేదీ కమిషన్ రేట్ పరిధిలోని బార్ అండ్ రెస్టారెంట్లు కూడా మూసివేయాలని ఆదేశించారు, కలదు కోణాలు సైతం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు విక్రయాలు చేయకూడదని తెలిపారు, ఒకవేళ నిబంధన పాటించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,

# ఖమ్మం నగర 57వ డివిజన్‌లో మున్సిపాలిటీ కమిషనర్ పర్యటన

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 13 ప్రభాతవార్త**



ఖమ్మం నగర పరిధిలోని 57వ డివిజన్లో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ శుక్రవారం 57వ డివిజన్ నందు సుడిగాలి పర్యటన చేసినారు ఈ పర్యటనలో భాగంగా కమిషనర్ 50వ డివిజన్ కార్పొరేటర్ ముస్తఫా ఫరీదా బేగం 57వ డివిజన్ ప్రజలు కలిసి డివిజన్లో ఉన్న పలు సమస్యల మీద కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా వారు స్థానిక 57 వ డివిజన్ లో ప్రైమరీ స్కూల్ మరియు హై స్కూల్ అంగన్వాడీ స్కూల్ మరియు స్కూల్ కి సంబడిందించిన డైనింగ్ టేబుల్ చైర్స్ మరియు డిజిటల్ బోర్డు డివిజన్ కుసంబందించిన డ్రైనేజి లు సీసీ రోడ్స్ పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ.. వాటిపై స్పందించి వెంటెనె అమలు చేస్తాం అని మునిసిపల్ కమీషనర్ తెలిపినారు ఈ కార్యక్రమం జిల్లా నాయకులు ముస్తఫా డివిజన్ అధ్యక్షులు దేవుళ్ళ ప్రసాద్ డివిజన్ సెక్రటరీ బట్టు స్టాలిన్ వైస్ ప్రెసిడెంట్ దేవి సింగ్ మరియు రాజా పరుశరామ్ మలేష్ మస్తాన్ మోహన్ రవీందర్ భద్రం మోలాలి యాకుబ్ వజీర్ అలియా కనకరాజు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో ముందుండాలి

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 13, ప్రభాత వార్త:**

నగరంలోని న్యూ విజన్ పాఠశాల ప్రైమరీ,ప్రీ ప్రైమరీ విభాగం వార్షిక క్రీడా మహోత్సవాన్ని గురువారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించినట్లు ప్రైమరీ ప్రిన్సిపాల్ సిహెచ్ మాధవి తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సి.హెచ్.కార్తీక్, పి.కీర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులను చిన్నప్పటినుంచే ప్రోత్సహించడానికి ఒక వారం రోజులపాటు అన్ని క్రీడాంశాలలో ఆటల పోటీలను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ అబాద్ అలీ ,జే.వి.మైఖేల్,సిహెచ్ మాధవి,పి.శ్రీలేఖ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం స్ఫూర్తినిచ్చే గొప్ప ఉదాహరణ

**-బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి**

**కందుల సంధ్యారాణి**

**-చావా ఉచిత చిత్ర ప్రదర్శన**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం మనకు అనేక విధాలుగా స్ఫూర్తినిచ్చే గొప్ప ఉదాహరణ అని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో గోదావరిఖని ఊర్వశి థియేటర్‌లో గురువారం ఉచితంగా చావా చిత్ర ప్రదర్శనను నిర్వహించారు. ముందుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి ఊర్వశి థియేటర్ వరకు బిజెపి నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ర్యాలీ అనంతరం ఊర్వశి థియేటర్‌లో చావా చిత్రాన్ని ఆమె కార్యకర్తలతో కలిసి వీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సినిమా ద్వారా యువతకు ఆత్మవిశ్వాసం, ధ్కైర్యం కలిగేలా స్ఫూర్తిని అందించడమే లక్ష ్యమని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ధ్కైర్యం, చాకచక్యం, రాజనీతులు, ప్రజాభిమా నాన్ని పొందిన తీరు అనేవి ప్రస్తుత పరిస్థితుల్లో కూడా మనకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. శివాజీ స్ఫూర్తిగా ముందుకు సాగాలంటే ఈ చిత్రం ద్వారా వారి జీవిత చరిత్రని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఉచిత ప్రదర్శనను విజయవంతం చేసిన థియేటర్ యాజమాన్యానికి, సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పిడుగు కృష్ణ, తోట కుమారస్వామి, మండల అధ్యక్షులు కోడూరి రమేష్, తడగొండ నర్సయ్య, సిలువేరు అంజి, భాస్కర్, అందే రాజ్ కుమార్ చారి, బండారి శ్యామ్ కుమార్, పంగ రవి, మామిడి వీరేశం, జక్కుల ప్రవీణ్, జక్కన బాలు, పద్మ, అపర్ణ, పంగ రవి, జనగామ శివరాం, మెరుగు శ్రీనివాస్, తిరుపతి, బుంగ మహేష్ తదితరులున్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలు గుడిపాటి వీణావాణికి చార్జి మెమో జారీ చేసిన డిఈఓ

పది రోజుల్లో లిఖితపూర్వక సంజాయిషీ

ఇవ్వాలని ఆదేశాలిచ్చిన జిల్లా విద్యాధికారి

జూలపల్లి, ప్రభాతవార్త:



వడ్కాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న గుడిపాటి (ఊకంటి) వీణావాణికి విధుల నిర్లక్ష్యం, దుష్ప్రవర్తన వంటి పలు అభియోగాలపై పెద్దపల్లి జిల్లా విద్యాధికారి ఛార్జ్ మెమో జారీ చేశారని ఫిర్యాదు దారుడు అమరగాని ప్రదీప్ కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఛార్జ్ మెమో నకలు కాపీలను మీడియాకు విడుదల చేశారు. గత కొన్నేళ్లుగా గుడిపాటి వీణావాణి తన ఇష్టారాజ్యంగా వ్యవ హరిస్తున్న తీరుపై, ప్రభుత్వ ఉద్యోగిగా విధులను నిరక్ష ్యం చేస్తూ, ప్రభుత్వధనాన్ని నిబంధనలకు విరుద్ధంగా దోచుకుంటూ, చేస్తున్న అవినీతి అక్రమాలపై తాను పోరాడుతున్నానని పేర్కొన్నారు. తనపైన వీణావాణి రాళ్లతో దాడి చేసిన విషయమై ఆధారాలతో సహా ఫిర్యాదు చేయగా విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఇంటి అద్దె పొందుతున్న విషయమై కూడా వీణావాణికి జిల్లా విద్యాధికారి చార్జ్ మెమో ఇచ్చారన్నారు. పది రోజుల్లో ఈ విషయాలపై లిఖితపూర్వక సంజాయిషీ ఇవ్వాలని, తదుపరి శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. విధుల పట్ల నిరక్ష ్యం చేసి ఇష్టారీతిన వ్యవహరిస్తే చెల్లిపోతుందనుకునే ప్రభుత్వ ఉద్యోగులకు ఇలాంటి చర్యలు చెంపపెట్టు లాంటివని, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, మర్యాదగా సత్ప్రవర్తనతో మెలగాలని లేకపోతే చట్ట పరిధిలో శిక్షలు తప్పవని ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు.

## ఎస్సీ, ఎస్టీ కేసుపై ఎసిపి విచారణ

ముత్తారం, ప్రభాతవార్త.



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై గోదావరిఖని ఎసిపి మడత రమేష్ గురువారం విచారణ చేపట్టారు. తనను కులం పేరుతో దూషించాడని ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మెంత్రి ఓదెలు అదే గ్రామానికి చెందిన సముద్రాల రమేష్‌పై ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గోదావరిఖని ఎసిపి మడత రమేష్ ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్‌తో కలిసి ఖమ్మంపల్లి గ్రామంలో విచారణ జరిపారు.

## 65 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పౌర సరఫరా అధికారులు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



అక్రమంగా తరలిస్తున్న 65 క్వింటాళ్ల రేషన్ బియాన్ని పట్టుకు న్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు. గురువారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ పక్క సమాచారంతో పెద్దపల్లి లోని బండారి కుంట, సుల్తానాబాద్ మండలంలోని దేవునిపల్లి గ్రామాల్లో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించగా దేవునిపల్లి గ్రామంలో నిల్వ ఉన్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని , పెద్దపల్లి లోని బండారి కుంట వద్ద అక్రమంగా నిల్వ ఉన్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లోఅధికారులు పట్టుకున్నారు. 65 క్వింటాళ్ల రేషన్ బియ్యం, ఆటో ను సీజ్ చేశామని, సీజ్ చేసిన రేషన్ బియ్యాన్ని ఎం.ఎల్.ఎస్ పాయింట్ కు తరలించామని, ఆటోను పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని పౌరసరఫరాల అధికారి తెలిపారు. వాహనం యజమాని, డ్రైవర్, అక్కడ పనిచేస్తున్న ఇతర లేబర్ పై తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో డిప్యూటీ తహసిల్దారులు రవీందర్, మహేష్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ శాసన సభ బిఆర్ఎస్ఎల్పి కార్యాలయంలో శాసన మండలి సభ్యురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పూలబొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకంటి చందర్ ఆకాంక్షి ంచారు

## నేరాలు-దారుణాలు

### మైనర్ బాలిక తో అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితునికి 3 సంవత్సరముల జైలు శిక్ష, రూ 5000 జరిమానా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన నిందితుడు మేకల స్వామి వయస్సు 36 సంవత్సరాలు అనే వ్యక్తి కన్నకూతురు(మైనర్ బాలిక) తో అసభ్య కరంగా ప్రవర్తించిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్.ఐ ఏం చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఫస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్ష ్యలను ప్రవేశపెట్టగా, సాక్ష ్యలను విచారించిన గౌరవ న్యాయమూర్తి శ్రీమతి నీలిమ గారు ఈ రోజున నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు 5000/ జరిమాన విదిస్తూ తీర్పునిచ్చారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు ,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ చిరంజీవి , సీఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్ , కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ మరియు సీఎం ఎస్ కానిస్టేబుల్స్ శ్రీధర్,కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

### సామాజిక మాధ్యమాల ద్వారా దూషిస్తూ, అసత్య ప్రసారం చేసిన కేసులో నిందితుడికి 5000 రూపాయల జరిమానా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన ఎరవేణి రమేష్ పై అదే గ్రామానికి చెందిన నిందితుడు ఎం డీ. నజీర్ అనే వ్యక్తి సామాజిక మధ్య ద్వారా రమేష్ పై తప్పుడు ప్రచారాలు చేస్తూ, దూషిస్తూ అతడిని మానసిక క్షోభకు గురి చేసినందుకు నిందితుడు నజీర్ పై గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో అప్పటి ఎస్సై జీవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్టుకు ఆధారాలు సమర్పించగా ఈ రోజు గౌరవ న్యాయమూర్తి శ్రీ వినీల్ కుమార్ సెకండ్ అడిషనల్ జే ఎఫ్ సి ఎం నిందితుడికి 5000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు.

## భర్తను హత్య చేసిన భార్య

మేడిపల్లి, ప్రభాతవార్త:



మద్యానికి బానిసై నిత్యం భార్యను వేధింపులకు గురి చేస్తున్న భర్తను తన భార్య దారుణ హత్యకు పాల్పడిన సంఘటన మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో గురువారం జరిగింది. వివరాల ప్రకారంకొండాపూర్ గ్రామానికి చెందిన తాలూకా రాజన్న (55) అనే వ్యక్తి గత కొంతకాలంగా మద్యానికి అలవాటు పడి తన భార్య లక్ష్మి ్మ తో గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో నెలరోజుల క్రితం తన భార్యతో గొడవపడి ఆమెను కొట్టగా ఆమె తలకు, చేయికి రక్త గాయాలయ్యాయి. కాగా ఈ నెల 12 రాత్రి అందగా 9:30 గంటల సమయంలో మృతుడు తాలూకా రాజన్న కొండాపూర్ గ్రామంలోని తన ఇంట్లో నిద్రిస్తుండగా అతడి భార్య అయినా తాలూకా లక్ష్మీ ్మ వేధింపులు భరించలేక గొడ్డలితో అతది మెడపై నరికి హత్య చేసింది. మృతుడికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. పెద్దకొడుకు, కూతురికి వివాహాలు కాగా, చిన్న కొడుకు ప్రస్తుతం గల్ఫ్ దేశంలో ఉన్నాడు. మృతుడి చెల్లెలు సంఘు శారద ఫిర్యాదు మేరకు ఎస్సై జి.శ్యాంరాజ్ జ్ కేసు నమోదు చేయగా, కోరుట్ల సీఐ బి .సురేష్ బాబు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



తన పంట పొలానికి నిరంధిం చడానికి నక్కల రవి పెగడపల్లి గ్రామానికి చెందిన యువ రైతు విద్యుత్ షాక్ తో గురువారం మృతి చెందాడు వివరాల్లోకి వెళితే మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన నక్కల రవి ఉదయాన్నే తన పంట పొలానికి నీరందించడానికి మోటార్ దగ్గరికి వెళ్లి స్తంభానికి ఉన్న కరెంటు డబ్బాను తీయగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు ఈ విషయాన్ని గొర్ల కాపరిలు చూసి గ్రామస్తులకు తెలిపారు మృతుడికి భార్య అనూష తో పాటు కుమారుడు అద్వైత్ కుమార్తె హర్షిని లు ఉన్నారు మృతుని కుటుంబాన్ని మండల మాజీ అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజనేవన సదయ్య గ్రామ మాజీ సర్పంచ్ ఆ రెల్లి సుజాత రమేష్ లు పరామర్శించారు సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు పటిష్ట కార్యాచరణ

సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి.
కోరుట్ల పట్టణంలో విస్తృతంగా పర్యటించిన
జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.





**కోరుట్ల, ప్రభాతవార్త** కోరుట్ల పట్టణంలో మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.గురువారం రోజున కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పనుల వసూలు, ఎల్ఆర్ఎస్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.కోరుట్ల పట్టణంలో అత్యధికంగా ఇంటి పన్ను బకాయిలు ఉన్న షాపింగ్ మాల్ లను సందర్శించి, రెండు రోజులలో బకాయిలు కట్టకుంటే సీజ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారూ. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,ఇప్పటి వరకు కోరుట్ల పట్టణంలో 80 శాతం ఇంటి పన్ను వసూలు అయిందని, ఈనెల 31 వరకు ఉన్న గడువులో 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయడానికి లక్ష ్యంగా పెట్టుకున్నామన్నారు.గడువు లోపల అందరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలని, లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈనెల 31 వరకు 25 శాతం రాయితీ ఉపయోగించుకొని అందరూ ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని, ఎవరైతే ఫ్రీ చెల్లించి రెగ్యులర్ చేసుకుంటారో వారికి వెంటనే సర్టిఫికెట్స్ జారీ చేయడం జరుగుతుంది అన్నారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో 46 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం ఆమోదించడం జరిగిందని, మిగతా వారిని కూడా ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోగా ఫీజు చెల్లించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.అత్యధిక బకాయిలు ఉన్న వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం, ఇంకా చెల్లించని వారి ఆస్తులను పురపాలక సంఘ చట్టం - 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. పట్టణ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని, అందరూ తమ ఆస్తి పన్నులను మరియు ఇతర మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 100!! పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులకు సూచించారు. అనంతరం కోరుట్ల పట్టణంలోని అర్బన్ ప్రైమరీ యూపీహెచ్ఎస్సి హెల్త్ సబ్ సెంటర్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పర్యవేక్షి స్తూ నిర్మాణ పనులను త్వరితగతన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట, ఆర్డీవోలు, జివాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, రామకృష్ణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




## అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మాదాపూర్ శీశీ 3/100కేవిఏ ట్రాన్స్ఫార్మర్ కు అదనపు ట్రాన్స్ఫార్మర్ 100కేవిఏ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెట్పల్లి డి ఈ గంగారం రైతులకు విద్యుత్ వినియోగం లో ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కెపాసిటర్ల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఏడిఈ ఆంజనేయరావు, ఏఈ శ్రీనివాస్, విద్యుత్ సిబ్బంది, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

## పానీపూరి బండి నడిపించేందుకు పర్మిషన్ ఇవ్వాలి

కోరుట్ల, ప్రభాతవార్త



బస్టాండ్ ప్రాంతంలో గల హనుమాన్ వ్యాయామశాల ముందు పానీపూరి బండి నడిపించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ నేషనల్ హాకర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు. సందర్భంగా ఫెడరేషన్ అధ్యక్షుడు షాహిద్ మహమ్మద్ షేక్ మాట్లాడుతూ ఫెడరేషన్ లో సభ్యురాలైన జాదవ్ లలిత గత 30 సంవత్సరాల నుండి కోరుట్ల బస్టాండ్ సమీపంలో పాచీపురి బండి నడిపిస్తూ వారి కుటుంబం జీవనం కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా షాపు వెనక భాగంలో గల హెయిర్ కటింగ్ షాప్ వారితో కొద్ది వ్యక్తిగత కారణాల వల్ల గొడవలు జరుగుతున్నాయి. వారు మా సభ్యురాలైనటువంటి జాదవ్ లతిత ఇంటికి వెళ్ళి బెదిరించినారు. అట్టి విషయమై లలిత కొడుకు ప్రేమ్ జాదవ్ పెయిర్ కటింగ్ షాప్ నిర్వహణ ఎందుకు బెదిరించారని అడుగగా, ఇరువురి మధ్య పెద్ద గొడవ దాడి వరకు వెళ్ళింది. ఈ విషయానికి సంబందించిన కేసు కేర్టులో పెండింగ్ లో ఉండగా, ఈ గొడవకు పానీపూరి బండికి ఎలాంటి సంబంధం లేదు. మున్సిపల్ పర్మిషన్ తో నడుపుతున్న ఈ బండి ని ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా నడుపుకునేందుకు మున్సిపల్ కమీషనర్ పర్మిషన్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

మేడిపల్లి, ప్రభాతవార్త



మేడిపల్లి మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవితక్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎంపీటీసీ మకిలి దాసు, దేశవేని కృష్ణ, బొంగోని మల్లేష్ గౌడ్, వొద్దినేని వెంకటేష్, నాంచారి రాజేందర్, దురిసెట్టి లక్ష ్మణ్, శ్యామ్, ప్రభూరావు, కడతాల వెంకటేష్, బూస రాకేష్, రాజేందర్ రావు, పరమేష్, సాయి, జలంధర్ గౌడ్, శేఖర్,నాగరాజ్, ప్రవీణ్, చిట్యాల రాజేందర్, రాములు, గుండోజీ కరుణాకర్,ఏషు, తాండ్ర మధు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలోని అంగడి బజార్ ప్రధాన కూడలిలో జాగృతి నాయకులు కొండ యుగంధర్ గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1000 మంది కార్మికులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జాగృతి నాయకులు కొండ యుగంధర్ మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంటు సభ్యురాలిగా, ఎమ్మెల్సీగా, జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలిగా సమాజానికి ఎనలేని సేవ చేస్తున్న కల్వకుంట్ల కవిత పేద ప్రజలకు ఏ కష్టం వచ్చిన ముందుండి తనవంతు సహాయసహకారాలు అందిస్తున్నారు. కల్వకుంట్ల కవిత తన సమాజ సేవ, అభివృద్ధి పనులతో కలకాలం నిలిచిపోయే విధంగా చరిత్రలో మరియు ప్రజల హృదయాల్లో నిలిచారు.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు కొండ యుగంధర్ , మహ్మద్ జావీద్ , నీలగిరి రాజెంధర్ రావు , పోతారం రమేష్ , వి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ క్యాంప్ గడి పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఎస్సా రెస్పీ గడి క్యాంప్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు హులీ పండుగ ను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ఒకరికొకరు ప్రకృతి సిద్ధమైన పువ్వుల రంగులు పూసుకొని ఆటా పాటలతో సంబరాలు చేసుకున్నారు. హోలీ పండుగ ను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు మాట్లాడుతూ కులం,మతం,ప్రాంతం అనే తేడా లేకుండా అందరూ ఒక్కటై సౌభ్రాతృత్వం సోదరభవంతో కలిసి మెలిసి ఉండాలనన్నారు. ఈ పండుగ ముఖ్య ఉద్దేశ్యం అని ఈ విధంగానే కలిసి మెలిసి జీవితంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సురేందర్, సురేఖ, ధన లక్షి ్మ, సుమలత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు గల్ఫ్ కార్మికుడు సన్మానం

భీమారం,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నుండి గల్ఫ్ కార్మికుల సమస్యలు, సంక్షేమం కోసం గల్ఫ్ కార్మికులం అందరం కోరుకున్న అంశాన్ని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ దేశాలలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా కోసం కృషిచేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృతజ్ఞతగా ధన్యవాదాలు తెలుపుతు భీమారం మండలం లింగంపేట గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు పలక ఆనందం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ హనుమాజీపేట్ బాలపెల్లి గ్రామాల మధ్య 31 లక్షల 50 వేలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పల్లె దావకానాలు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరయ్యాయి అని గ్రామస్తులు పల్లె దావకాన ద్వారా టీకాలు వేసుకోవాలని కోరారు వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వెల్దుర్తి గ్రామంలో పశువుల దావకాన అభివృద్ధికి 12 లక్షలు మంజూరు అయ్యాయని 38 కోట్లతో గ్రామీణ రహదారులు 15.5 కోట్లతో బీటీ రోడ్ల రెన్యువల్ 30 కోట్లతో ఈజీఎస్ రోడ్లు 10కోట్లతో ఎస్సీ సబ్ ప్లాన్10 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల సైతం మంజూరు కానున్నాయి అన్నారు అంతర్గాం నుండి తాటి పెల్లి వస్తాపూర్ నుండి కట్కాపూర్ లంబాడి తండా వయా రాజనగర్ చర్లపల్లి నుండి కండ్లపల్లి వయా పోరండ్ల వరకు జగిత్యాల అల్లిపూర్ వయా కండ్ల పల్లి రేచపల్లి నుండి కిం నాయక్ తండా చర్లపల్లి (బీర్ పూర్) హైదర్ పల్లి నుండి బాల పల్లి కుమ్మరి పెల్లి నుండి అయోధ్య ఎస్సీ కాలనీ జాఫర్ సామిల్ నుండి మోతే ఎస్సీ వాడ ధర్మారం ఎస్సీ కాలనీ అర్పపెల్లి నుండి కేనాల్ వరకు రంగా పేట నుండి రేచపల్లి రేచపల్లి నుండి కొత్తపల్లి తిమ్మాపూర్ ఎస్సీ కాలనీ నుండి లక్ష్మీ ౹పూర్ జాబితాపూర్ నుండి బీబీ రాజు పల్లి వరకు అభివృద్ధి పనులకు ఇసుక కొరత అని తన దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్ తో పాటు అధికార యంత్రంగానికి విషయాన్ని తెలపడం జరిగిందని ఇసుక కొరత లేకుండా చూస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముస్కు ఎల్లా రెడ్డి దశరథ రెడ్డి,బాల ముకుందం రవీందర్ రెడ్డి జైపాల్ రెడ్డి విక్రమ్ రమణ రెడ్డి కృష్ణ అంకం సతీష్ నరేష్ రాం శంకర్ ప్రవీణ్ రావు మోహన్ రెడ్డి వెంకటేష్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఉప సర్పంచ్ లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## అంగన్వాడి కేంద్రంలో ముందస్తు హోలీ పండుగ సంబరాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోనీ పొలాస సెక్టార్ ధర్మారం 1 అంగన్వాడి కేంద్రంలో ముందస్తు హోలీ సంబరాలను అంగన్వాడి పిల్లలతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో చిన్నారులు రంగులు పూసుకుని ఆనందంతో చిందులేస్తూ హోలీ సంబరాలు చేసుకున్నారు.

# గల్ఫ్ బాధితులకు అండగా రేవంత్ ప్రభుత్వం నిలుస్తుంది

### జగిత్యాల మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

గల్ఫ్ లో మృతి చెందిన గల్ఫ్ బాధితులకు అండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలుస్తుందమ్మా అంటూ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గల్ఫ్ బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు జగిత్యాల పట్టణం గాంధీనగర్ కి చెందిన సింగారపు గంగాధర్ దుబాయిలో మరణించగా మరియు తీన్కని వాస్తవ్యులైన కొత్తకొండ సాయి కృష్ణ దుబాయిలో మరణించగా మరియు సుధా వినయ్ కుమార్ సౌదీలో మరణించగా బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ బాధిత కుటుంబాలకు నష్టపరిహారంను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గత వారం నియోజకవర్గంలోని ముగ్గురు గల్ఫ్ బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున మంజూరయ్యింది. గల్ఫ్ బాధిత కుటుంబాల ఇండ్లకు వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, మంజూరైనా సొమ్ము రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా అందజేస్తారని, ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటారని అన్నారు. వీరి వెంట నాయకులు, బాధిత కుటుంబీకులు, ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జగిత్యాల జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించక పోవడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుంటుపడిందని ఆరోపించారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ లో విద్యారంగానికి 15!! నిధులు కేటాయించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఫీసు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలని, టి ఏ ఎఫ్ ఆర్ సి తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కుంధారపు రాజు, జోనల్ ఇంచార్జ్ నిఖిల్, జశ్వంత్ , ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పటిష్ట చర్యలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



రాబోవు వేసవి కాలానికి విద్యుత్ డిమాండ్ అనుగుణంగా అన్ని రకాల నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు అందులో భాగంగా జగిత్యాల డివిజన్ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకై విద్యుత్ శాఖ ద్వారా 100 కే వి 3 ఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ప్రారంభం చేసి, వినియోగదారులకు విద్యుత్ భద్రతా మరియు పొదుపు సూచనలు, రైతులకు మోటార్ల వద్ద కేపాసిటర్ ఏర్పాటు వలన కలిగే లాభాలు వివరించటం జరిగింది. రాబోయే వేసవి దృష్ట్యా అన్ని గ్రామాల్లో నిరంతర విద్యుత్ సరఫరా కై అవసరమైన చర్యలు చేపడుతున్నట్టు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. తదుపరి గొల్లపల్లి సబ్ స్టేషన్ లో నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించి విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఇందులో జగిత్యాల డి ఈ గోపికృష్ణ , సివిల్ ఏడీఈ అనుప్ , గొల్లపల్లి ఏడిఈ వరుణ్ కుమార్,గొల్లపల్లి ఏ ఈ రాకేష్ కుమార్, గొల్లపల్లి విద్యుత్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ పట్టా చేసిన రిటైర్డ్ తహసిల్దార్ పై కేసు నమోదు

చందుర్తి మార్చి 13 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో వ్యవసాయ భూమిని అక్రమంగా పట్టా చేసిన రిటైర్డ్ తాహసిల్దార్ బాలయ్యపై కేసు నమోదు చేసి, నోటీసు జారీ చేసినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. సీఐ కథనం ప్రకారం మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల ఎల్లయ్యకు చెందిన 893 సర్వే నెంబర్ లోని 0.18 గుంటల వ్యవసాయ భూమిని ఇదే గ్రామానికి చెందిన పత్తిపాక దేవరాజుకు 2005లో అక్రమంగా పట్టా చేశారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నోటీసులు ఇచ్చినటు సీఐ పేర్కొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు సన్మానం

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలం ఆలూరు ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని కవిత కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాకమిటి, గ్రామస్తులు సన్మానించారు. పిల్లలతో మెదిలిన తీరు, బోధనలో చేసిన కృషిని కొనియాడారు. గ్రామ పెద్దలు మెక్కోండ రాంరెడ్డి, చిలుక సంజీవ్, పూజిత, స్వరూప, ప్రధాన ఉపాద్యాయులు అక్కనపల్లి సతీష్ ఉపాద్యాయులు సాయికృష్ణ, రమేష్ రెడ్డి, శృతి పాల్గొన్నారు.

## పల్లె దావఖానా నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తక్కలపల్లి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా 20 లక్షలతో నిర్మించనున్న పల్లె దవాఖాన నిర్మాణపనులకు స్థల పరిశీలన చేసి పల్లె దావఖాన నిర్మాణానికి భూమి దానం చేసిన హనుమాన్ రెడ్డిని శాలువా తో సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముస్కు ఎల్లా రెడ్డి దశరథ రెడ్డి బాల ముకుందం రవీందర్ రెడ్డి జైపాల్ రెడ్డి విక్రమ్ రమణ రెడ్డి కృష్ణ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఉప సర్పంచ్ లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు జ్యోతి విద్యార్థులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీ కి చెందిన 8 వ తరగతి విద్యార్థులు మైత్రి (బాలికల విభాగంలో) శ్రీహర్ష ( బాలుర విభాగంలో) అక్టోబర్ 10 , 2024 పెద్దపెల్లి లో నిర్వహించిన జోనల్ స్థాయి స్ జె ఫ్ యు 14 ఫుట్ బాల్ పోటీలలో పాల్గొని ఈ నెల 14 నుండి 16 వరకు డాక్టర్ బాల కిష్టయ్య క్రీడా ప్రాంగణం, వనపర్తి లో జరిగే రాష్ట్ర స్థాయి ఫూట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థులను అభినందించి, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపాలని ఆకాంక్షి ంచారు. పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మోనికా రావు ఉపా ధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో హోళి పండగ జరుపుకోవాలి

**సిఐ నిరంజన్ రెడ్డి**



**మెట్ పల్లి, ప్రభాతవార్త:**

మెటుపల్లి సర్కిల్ పరిధిలోని మెట్పల్లి, ఇబ్రహింపట్నం, మల్లాపూర్ మండల ప్రజలు హోళి పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి గురువారం పత్రికా ప్రకటనలో అన్నారు. ఈ సంద ర్భంగా సిఐ మాట్లాడుతూ..సర్కిల్ పరిధిలోని ప్రజలు హులీ పండగను ఆనందంగా, సురక్షి తంగా జరుపుకోవాలని, శాంతి భద్రతలకు భంగం కలుగకుండా చూడాలని, మద్యం మత్తులో వాహనాలు నడపడం చేయవద్దన్నారు. పండగ రోజు ఉదయం 6 గంటల నుంచి మధ్యాన్నం 12 గంటల వరకు మాత్రమే హులీ ఆడాలని సూచించారు. సురక్షి తమైన రంగులను ఉపయోగించాలని, హాని కరమైన రసాయనాలు ఉన్న రంగులను వాడవద్దని, ఇష్ట పడని వ్యక్తులు, పరిచయం లేని వాహనదారులపై రంగులు విసరడం కఠినంగా నిషేధించబ డిందని, పబ్లిక్ రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో, ప్రజలను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం చట్టరిత్యా నేరమని తెలిపారు. ఇట్టి ఆదేశాలను ఉల్లంగించిన వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు హులీ పండుగను, ఆనందంగా, సంతోషంగా కుటుంబసభ్యుల తో కలిసి జరుపుకోవాలని కోరుతూ, సర్కిల్ పరిధిలోని ప్రజలందరికీ సిఐ నిరంజన్ రెడ్డి హోళి పండగ శుభాకాంక్షలు తెలియచేశారు.




## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ నాయకులు పుల్ల జగన్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ,విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ లు, పెన్నులను పంపిణీ చేశారు. నాయకులు జగన్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పట్ల అనునిత్యం పోరాడుతూ, నిజామాబాద్ పార్లమెంటు అభివృద్ధికి ఎంతో కృషి చేసిన కల్వకుంట్ల కవిత సమాజ సేవలతో జనహృదయాలను గెలుచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట ప్రభాకర్, అధ్యాపక బృందం, బీఆర్ ఎస్ నాయకులు డాకురి వెంకటేష్, పిడుగు శ్రీనివాస్ , గొల్లపల్లి రాజెంధర్, డబ్బ గంగారెడ్డి, తేలు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో ఘనంగా కామ దహనం

**మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:**



మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి చావిడి వద్ద కామ దహనం కార్యక్రమంఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు మైళరపు రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఛవిడి ప్రాంతం లో ఏర్పాటు చేసిన కామదహనం లో మొదట పురోహితులు భాస్కర శర్మ బాలకృష్ణ శర్మ ఆధ్వర్యం లో పుజలు నిర్వహించి రతి మన్మదుల చిత్రాలను దహనం చేశారు ఈ కార్యక్రమం లో ఎల్మీ రవి దొంతుల లక్ష్మీ మ్మనారాయణ కొత్త నవీన్ చాడ సురేష్ కటకం శంకర్ కోట కిరణ్ కుమార్ దొంతుల సంతోష్ చకినం కేదార్నాథ్ చింత లవ కుమారు ప్పాపట్టి అరుణ్ చిళమంతుల శివ ఆద్విక్ రాజ్ ఆనిష్ ప్రథిక్ రాజ్ మరియు సభ్యులు పాల్గొన్నారు

## తిమ్మాపూర్ పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు

**ఇబ్రహింపట్నం, ప్రభాతవార్త :**



మండలంలోని తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రాల విజయలక్ష్మి మ్మి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, హోలీ పండగ చిన్న, పెద్ద తేడా లేకుండా ఆనందంగా జరుపుకుంటారని, హోలీ సంబరాల్లో ఉపయోగించే రంగులు కల్తీ మాయమై రసాయనాలతో కూడుకొని ఉంటాయని, వాటివల్ల చర్మవ్యాధులతో పాటు అనారోగ్యానికి గురవుతారని సూచించారు. అలాగే పర్యావరణాన్ని పరిరక్షి ంచుకునేందుకు మన చుట్టుపక్కల ఉన్న సహజ సిద్ధమైన వాటితో రంగులు తయారు చేసుకుని హోలీ సంబరాలు జరుపుకోవాలని సూచించారు. పాఠశాలలోనే మోదుగ పూలతో రంగులు తయారుచేసే విధానాన్ని విద్యార్థులకు చూపించారు. అనంతరం బోర్ గా పూలతో తయారుచసిన రంగులతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందస్తు హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తులసి వేణుగోపాల్, కల్లూరి నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

**మెట్ పల్లి, ప్రభాతవార్త:**



పట్టణ మున్సిపల్ పరిధిలోని 13 వవార్డులో గల నిఖిల్ భరత్ కాన్వెంట్ హైస్కూల్‌లో మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి అవగాహన కలిగిస్తూ.. చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని మీ తల్లిదండ్రులకు విన్నవించాలని తెలపడం జరిగింది. పారిశుధ్యం, పరిశుభ్రత, స్వచ్ఛత కోసం మా సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బృహమహర్షి, ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, శానిటేషన్ జవాన్లు అశోక్, నరేష్, నర్సయ్య ,అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ ను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు

**మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:**



మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే .వేంకయ్యను గురువారం అదే కళాశాలలో పూర్వ విద్యార్థులైన డాక్టర్ పడాల తిరుపతి, బిల్ల రాజేందర్ మరియు తదితర అధ్యాపకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వేంకయ్య గత 35 సంవత్సరాలుగా లెక్చరర్ గా విధులు నిర్వహిస్తూ, ఎందరో విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచారని, అద్భుతమైన నైపుణ్యాలతో మరియు జీవన నైపుణ్యాలతో విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపారని, ఇప్పటికి తనదైన శైలిలో కళాశాలను నిర్దేశం చేస్తూ, విద్యార్థులను కళాశాలలో చేర్పించుటతో పాటు ఉత్తీర్ణత ఫలితాల, కళాశాల నిర్వహణలో, అధ్యాపకులతో కలిసి తనదైన ముద్రవేశారని, కళాశాల అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషి స్తున్నారని పూర్వ విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గతంలో ప్రిన్సిపాల్ గా పని చేసిన డాక్టర్ బూర్ల చంద్రశేఖర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తుంటి దేవన్న, అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ ఓ డి మనోజ్ కుమార్, గట్టయ్య, అంజయ్య, సత్తయ్య తదితర అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## టిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

కల్వకుంట్ల కవిత జన్మదిన పురస్కరించుకొని బిఆర్ఎస్ యువజన విభాగం జగిత్యాల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్, తిరుపతి సీనియర్ నాయకులు చింతల గంగాధర్ యూత్ నాయకులు ప్రణయ్ మనోజ్ చరణ్ హరి కృష్ణ సల్మాన్ షబ్బీర్ అనిల్ హర్షిత్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో దశమ బ్రహ్మోత్సవాలు

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**



జిల్లా కేంద్ర లోని శ్రీ అష్టలక్ష్మి మ్మ సహిత లక్ష్మీ మ్మనారాయణ స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న దశమ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం సుప్రభాతం పంచహారతి నిత్య హోమం, నవ కలశ స్నపనము, సాయంత్రం వసంతోత్సవం వేద సదస్సు తీర్థప్రసాద వితరణ అన్నదానంతో ఈనాటి కార్యక్రమం పూర్తయిందని సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేష్ పాండే, ప్రముఖ వేదపండితులు నంబి వాసుదేవాచార్య, వంశీకృష్ణమాచార్య బృందం కార్యక్రమాలు నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు డాక్టర్ శశి కుమార్, డాక్టర్ వందన శ్రీవన్స్, శ్రీ నికేత్, మరియు శమంత, సామాజిక కార్యకర్త తవు టు రామచంద్రం, భక్తులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏఎంసి చైర్మన్ దంపతులకు సన్మానం

**మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:**

మెట్‌పల్లి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ దపంతులకు గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో శంకర్, రఘు గణేష్, కాశి రావు, నర్సింగరావు, పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్ మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు .విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల విద్యారంగ మొత్తం నిర్వీర్యం అయిపోతుందని అన్నారు . విద్యా ర్థులకు గత కొన్ని సంవత్సరాలుగా స్కాలర్ షిప్ రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి మధ్యాహ్న భోజనానికి నిధులు కేటాయించాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు కేజీబీవీలు సంక్షేమ హాస్టళ్లకు పక్క భవనాలు నిర్మించాలని




అన్నారు.ఏఓకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్ గర్ల్స్ కన్వీనర్ సంజన జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్ శివ నాయకులు రాహుల్, శ్రీధర్, సాయికుమార్, మధు, తదితరులు పాల్గొన్నారు

# నిజానిజాలు సాక్షాదారాలతో నిరూపిస్తాం

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ

తంగళ్ళపల్లి,మార్చి 13,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా టోని మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాములో జరిగిన దోపిడిని, అరాచకాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అవినీతిని ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకులు నిలదీయడం జరుగుతుం దన్నారు.దీంతో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు చేసే ఆరోపణలపై చర్చకు వచ్చే ధైర్యం లేకుండా సహనం కోల్పోయి వ్యక్తిగత విమర్శలు చేయడం జరిగిందన్నారు.ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యక్తిగతంగా దూషించడాన్ని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు.బిఆర్ఎస్ నాయకులు మాట్ల మధు విసిరిన సవాలను స్వీకరిస్తున్నామని అన్నారు.ఈ నెల 16వ తేదీన జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ వద్దకు ఉదయం11 గంటలకు మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన నిజ నిజాలు సాక్షాదారాలతో నిరూపిస్తామని పేర్కొ న్నారు.సవాల్ విసిరిన బిఆర్ఎస్ నేత మాట్ల మధు అంబేద్కర్ వద్దకు రావాలని కోరారు. ప్రజాపాలన ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రతి గృహానికి 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని దీనిలో మధు కూడా లబ్ధిదారుడు కావడం సంతోషంగా ఉంది అన్నా రు.సర్పంచ్ గా ఉండి ప్రభుత్వ సొమ్మును,జనం సొమ్మును వాడుకున్నారని ఆరోపించారు.ఈ సమావేశంలో కటకం రాజశేఖర్,మునిగల రాజు, బైరినేని రాము, ఏఎంసి డైరెక్టర్ ఆరేపల్లి బాలు, గుగ్గిల శ్రీకాంత్ గౌడ్, చుక్క శేఖర్,చేన్నమనేని ప్రశాంత్,భరత్ గౌడ్,బండి పరశు రాములు,మల్లేశం యాదవ్,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# సిరిసిల్ల వార్త

## రైతుల కోసం కేసులకు సైతం వెనుకాడని నాయకులు

తంగళ్ళపల్లి,మార్చి 13,ప్రభాతవార్త:



రైతుల పోలాలు ఎండిపోకుండా నీళ్ల అందించాలని తాపత్రయంతో జక్కాపూర్ శివారు నుండి దాచారం, రామచంద్రపూర్,బాణప్ప చెరువు మీదుగా ఎల్లమ్మ చెరువుకు నీళ్ల కోసం జక్కపూర్ కెనాల్ దగ్గర కాలువకు గండి కొట్టినందుకు తంగళ్ళపల్లి మండల రైతులపై కేసు నమోదయింది.సిద్దిపేట ఇరిగేషన్ ఏఈ ఫిర్యాదుతో చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్లో పోలీసులు కేసు నమోదు చేశారు.రైతుల పొలలు ఎండిపోకుండా వుండడానికి ఎన్ని కేసులు పెట్టిన భయపడే ప్రసక్తే లేదని కేసు నమోదైన మాజీ ఎంపిటిసి బైరినేని రాము,రైతులు పేర్కొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకలు

ముస్తాబాద్ మార్చ్ 13 (ప్రభాతవార్త):



ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళా మండల నాయకురాళ్ళు మెంగని స్వర్ణ, మెంగని బాల్ లక్ష్మి ్మ, కుర్ర సావిత్రి ఆధ్వర్యంలో పుట్టినరోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకురాళ్ళు మాట్లాడుతూ తెలంగాణ జాగృతిని స్థాపించి, తీరొక్క పూలతో పేర్చే తెలంగాణ పండుగ బతుకమ్మను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు పరిచయం చేసి, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబిమించేలా చేస్తూ సామాజిక కార్యక్రమాలతో ఎప్పుడూ ప్రజల్లోవుండే కవితకు నిండు నూరేళ్ల ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.సర్వర్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, యూత్ మండలాధ్యక్షుడు శీలం స్వామి, మాజీ సర్పంచ్ లు నల్ల నర్సయ్య, దమ్మ రవీందర్, నాయకులు రాజమల్లు, శ్రీనివాస్, నర్సింలు, రంజిత్, వంగూరి దిలీప్, కిషన్, పద్మ రెడ్డి, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లిలో కవయిత్రి మొల్ల మాంబ జయంతి వేడుకలు

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండల కేంద్రంలో గురు వారం రోజు కుమ్మర్ల ఆడ పడుచు శ్రీ శ్రీ శ్రీ మొల్లమాంబ జన్మదిన వేడుకలను శాలివాహన సంఘ భవనంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం కవయిత్రి మొల్ల మాంబ జయంతిని అధికారంగా జర పాలని అన్నారు.కార్యక్రమంలో సంఘం యూత్ నాయకులు పాల్గొన్నారు

## వికాస్ డిగ్రీ, పీజీ కాలేజ్ లో ఫుడ్ ఫెస్టివల్

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



పట్టణంలోని వికాస్ డిగ్రీ పీజీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం ఫుడ్ ఫెస్టివల్ , ట్రెడిషనల్ డే ఘనంగా నిర్వహించారు . ముఖ్య అతిథులుగా సిరిసిల్ల జిల్లా న్యాయ సేవదికార సంస్థ సెక్రటరీ రాధిక జైస్వాల్ , గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ హాజరయ్యారు . విద్యార్థులు చేసిన ఆహార పదార్థాలు జొన్న గటక, మక్క గటక, జొన్న రొట్టెలు, మక్క రొట్టెలు, కుడుములు, రాగి సంకటి,లాంటి వివిధ వంటకాలను పరిశీలించి రుచి చూసి అందులో ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రకటించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుగ్గిళ్ళ జగన్ , అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన బి.ఆర్.ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన ఎస్పీ గా భాధ్యతలు స్వీకరించిన గీతే మహేష్ బాబాసాహెబ్ ను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మి ్మనారాయణ, వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, సిరిసిల్ల మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎండి సత్తార్ మొదలగు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లంతకుంటలో ఎస్ఐ జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఇల్లందకుంట మండల కేంద్రములోని పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఐని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బత్తిని స్వామి, తిప్పారపు శ్రవణ్, గుంటి మహేష్, వజ్జపల్లి శ్రీకాంత్, చిమ్మనగొట్టు శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి పై విమర్శలు మానుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు చేయడం తగదని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్పు పేరుతో ప్రజల నోట్లోమట్టికొట్టిన సీఎం రేవంత్ రెడ్డి అన్నారు .ఇచ్చిన హామీలు అమలు చేయడములో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథములో ముందుకు తీసుకెళ్లిన కేసీఆర్ ను విమర్శించడం భావ్యం కాదన్నారు .ఈ కార్యక్రమంలో ఎండి.సాదుల్, కూస నరేష్,కూనబోయిన రఘు, సత్యం, దోంతుల శంకర్ లింగం,మహేష్, మధు, నాగుల సాయిప్రసాద్, జనార్దన్, ప్రశాంత్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.



# పన్నులు చెల్లించి.. పట్టణ అభివృద్ధికి సహకరించాలి

**-నెలాఖరులోగా ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలుకు చర్యలు**

**-జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

మెట్ పల్లి, ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలో ప్రజలు పన్నులు చెల్లించి.. పట్టణ అభివృద్ధికి సహకరించాలని, అలాగే ఎల్ ఆర్ ఎస్ ఫీజులు ఈ నెలాఖరులోగా చెల్లించేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మెట్ పెల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నుల వసూలు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారుల ఫీజు చెల్లింపు ల గూర్చి గురువారం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్యాలయం సందర్శించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో నూరు శాతం ఇంటి పన్ను ఈనెల 31 వరకు వసూలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు.గడువు లోగా ప్రజలు అందరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలని, లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.అలాగేఈనెల 31 వరకు 25 శాతం రాయితీ ఉపయోగించుకొని ఎల్ ఆర్ ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరూ రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని, ఎవరైతే ఫీజు చెల్లించి రెగ్యులర్ చేసుకుంటారో వారికి వెంటనే సర్టిఫికెట్స్ జారీ చేయడం జరుగుతుంది అన్నారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అత్యధిక ఇంటి పనులు బకాయిలు ఉన్న వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం, ఇంకా చెల్లించని వారి ఆస్తులను పురపాలక సంఘ చట్టం 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. పట్టణ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని, అందరూ తమ ఆస్తి పన్నులను , ఇతర



మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 100!! పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులకు సూచించారు.అలాగే పట్టణంలో మున్సిపల్ సిబ్బంది పన్నుల వసూలు చేస్తున్న సమయంలో కలెక్టర్ వెంట ఉండి మరీ పరిశీలించారు.అనంతరంమెట్ పెల్లి పట్టణ శివారులో నూతనంగా నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ కొరకు స్థల సేకరణ పనులను ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ప్రజలకు అనుగుణంగా ఉండే స్థలంలో హెల్త్ సెంటర్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్,తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణం మంచినీళ్ల బావి దగ్గర 29,30 వార్డులకు సంబంధించి 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను,న్యూ హై స్కూల్ లో 10 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,కృదను నాగయ్య,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పంబాల రాం కుమార్,మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుమాల రాజ్ కుమార్,మాజీ కౌన్సిలర్ లు తోట మల్లీ కార్జున్, బోడ్ల జగదీష్ ,పిట్ట ధర్మరాజు,కూతురు రాజేష్,నాయకులు డిష్ జగన్,రామ్మోహన్ రావు, ప్రభాత్,శరత్ రావు,శ్రీరామ్ భిక్షపతి,రంగు మహేష్,ప్రవీణ్ రావు,డాన్ శ్రీను,జంగాతిరుపతి, గంగాధర్, కుశ్రు,అనీఫ్, ప్రసాద్,



దర్మేందర్,శ్రీనివాస్,రజాక్,పట్టణ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి లో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రభాత వార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ గీత కార్మికుడు ఉపాధి నిమిత్తం తాటి చెట్టు ఎక్కుతు ప్రమాదవ శాత్తు చెట్టు పైనుండి కిందపడి గాయాలు కాగా శ్రీనివాస్ గౌడ్ ను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆస్పత్రిలో పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నరు.గాయపడ్డ శ్రీనివాస్ గౌడ్ కు నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సంబంధిత వైద్యులకు సూచించారు.ఎక్సైజ్ అధికారులతో మాట్లాడి ఆర్థిక సాయం అందే విధంగా కృషి చేస్తానని ధైర్యం తెలిపారు.అదే ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న కండ్లపల్లి గ్రామానికి చెందిన ఎస్.చంద్రయ్య,బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన కట్లకుంట తిరుపతి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.వారి .వెంట బీర్ పూర్ మండల నాయకులు నారపాక రమేష్,జక్కినపెల్లి శ్రీనివాసరావు,మాజీ ఉప సర్పంచ్ హరీష్,మాజీ సర్పంచ్ రిక్కల ప్రభాకర్, గంగదరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు... చీప్ మినిస్టర్

**బిఆర్ఎస్ నేత కౌశిక హరి**

గోదావరిఖని, ప్రభాతవార్త: రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు... చీప్ మినిస్టర్ అని బిఆర్ఎస్ నేత కౌశిక హరి విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి మాజీ సిఎం కెసిఆర్ పై మాట్లాడిన తీరును వ్యతిరేకిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి చావు నోట్లో తలపెట్టి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను ప్రత్యేక రాష్ట్రాని నెరవేర్చిన ఉద్యమ నేత, పదేళ్ళ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని బంగారుమయంగా తీర్చిదిద్దిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని సిఎం రేవంత్ రెడ్డి తన వక్ర బుద్దితో ఇప్పుడు స్ట్రక్చర్ మీదున్నాడు... రేపు మార్చురీకి పోతాడని అనడాన్ని తీవ్రంగా ఖండిరచారు. ఏ మనిషి కూడా సాటి మనిషిని అనని దుర్మార్గపు మాటలు రేవంత్ రెడ్డి అన్నారని, కాంగ్రెస్ పార్టీ డిఎన్ఎలోనే సంస్కారం లేదని విమర్శించారు. సభ్యత లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పాలించడం మన దురదృష్టమని, రేవంత్ రెడ్డి వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి కుసంస్కారంతో ఉద్యమ నేత కెసిఆర్ను మార్చురికి పంపిస్తా అని మతి లేని మాటలు మాట్లాడారని, కాంగ్రెస్ అధిష్టానం వెంటనే ముఖ్యమంత్రి పదవి నుంచి రేవంత్ రెడ్డిని తొలగించాలని. ఆయన ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని, అలాంటి మతిలేని వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేయడం దురదృష్టకరమని అన్నారు.

## హోలీ పండుగను ఆనందంగా జరుపుకోవాలి

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో హోలీ వేడుకలు జరుపు కోవాలని సూచించారు. ముఖ్యంగా యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని ద్విచక్ర వాహా నాలపై ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని,చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులకు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హోలీ రోజున పోలీస్ సిబ్బంది ముమ్మరంగా పెట్రోలింగ్ , డ్రంక్ అండ్ టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హోలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అదిక నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు అని సూచించారు. పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కఠిన చర్యలుతీసుకోవడం తో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి విజ్ఞప్తి చేసినారు.

## నృసింహాలయ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

**- చైర్మన్ గా జక్కు రవీందర్ ఎన్నిక**

ధర్మపురి ప్రభాతవార్త:





ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.దేవస్థానం ఆవరణలో గల శేషప్ప కళా వేదికపై ఏర్పాటుచేసిన ఇట్టి కార్యక్రమంలో దేవదాయశాఖ కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ నాయిని సుప్రియ ఉదయం వేళలో 13 మంది ధర్మకర్తల మండలి సభ్యులతో పాటు ఉప ప్రధానార్చకులు నేరెల్ల శ్రీనివాస చార్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం దేవస్థానం పాలక మండలి చైర్మన్ గా జక్కు రవీందర్ ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైన రవీందర్ తో పాటు పాలకమండలి సభ్యులను దేవస్థానం ఈవో శ్రీనివాస్ సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. చివరగా స్థానిక వర్తకులు, వ్యాపారులు ,ఉద్యోగులు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, సంగ నర్సింహులు ,చిలుముల లక్ష్మణ్ ,చీపిరిశెట్టి రాజేష్, అప్పం తిరుపతి, గాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఎస్పీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ బి గితే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసారు

# పేషంట్ ను బ్రతికించడమే మా ఉద్దేశ్యం

**యశోదలో చాలా సక్సెస్ స్టోరీలు ఉన్నాయిడాక్టర్ మోహన్ కృష్ణ**

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ లో చాలా సక్సెస్ స్టోరీలు ఉన్నాయని న్యూరో పిజిషియన్ డాక్టర్ మోహన్ కృష్ణ అన్నారు..గురువారం కరీంనగర్ యశోద హాస్పిటల్ లో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు..హాస్పిటల్ కి వచ్చే ప్రతి పేషంట్ ను బ్రతికించడం కోసం ఒక టీమ్ వర్క్ యశోద హాస్పిటల్ లో జరుగుతుందన్నారు..వ్యాధితో వచ్చే ప్రతి ఒక్కరికీ చికిత్స తో పాటు ధైర్యాన్ని కూడా వారిలో కలుగజేస్తామని చెప్పారు.. ఈ మధ్య కాలంలోనే పెద్దపల్లి జిల్లాకు చెందిన రమేష్(41) జ్వరం,తలనొప్పి, తలతిరగడం, సెన్సోరియం మార్పులతో యశోద హాస్పిటల్ హైదారాబాద్ లో ఒక రోజు అడ్మిట్ అయ్యారని తెలిపారు..దీంతో వెంటిలేటర్ పై చికిత్స అందించి, ఎంఆర్ఐ స్కానింగ్ తీసినప్పుడు లెప్టో మెంగినిటిస్,మెదడు కుడివైపు రక్తం గడ్డకట్టి ఉన్నట్లు వ్యాధి నిర్ధారణ అయిందన్నారు.దీంతో వెంటనే చికిత్స అందించి పేషంట్ ప్రాణాలను కాపడినట్లు తెలిపారు.. ఏదైనా అనారోగ్యంతో ఎవరైనా బాధపడితే తప్పకుండా డాక్టర్ ను సంప్రదించి వైద్యం వెంటనే తీసుకోవాలన్నారు..ఈ విధంగా చేయడం ద్వారా పేషంట్ ప్రాణాలను కాపాడటంతో పాటు తొందరగా కోలుకునే అవకాశం ఉందన్నారు..ప్రెస్ మీట్ లో యశోద హాస్పిటల్ డాక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు...



# ట్రాఫిక్ అవగాహన పార్కుతో ప్రమాదాల నివారణ

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

ట్రాఫిక్ పార్కు సందర్శించడం ద్వారా పిల్లలకు అవగాహనతో పాటు ప్రమాదాలను నివారించవచ్చని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. తిమ్మాపూర్ లోని రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో ఉన్న పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కును జిల్లా కలెక్టర్ గురువారం సందర్శించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ పార్కులో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ పట్ల పిల్లలకు అవగాహన కలిగించే అన్ని రకాల బోర్డులు, గుర్తులు, సిగ్నల్స్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. నమూనా ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి అక్కడ అప్రమత్తత కోసం తీసుకోవాల్సిన చర్యలు వివరించే బోర్డు ఏర్పాటు చేయాలని వివరించారు. అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ ట్రాఫిక్ పార్కు సందర్శించేలా చూడాలని తెలిపారు. చిన్నప్పటి నుండే ట్రాఫిక్ అవగాహన వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. ట్రాఫిక్ పార్క్ లో ఏర్పాటు చేసిన ప్రతి గుర్తు గురించి పిల్లలకు వివరించాలని అన్నారు. పార్కు డివైడర్లలో పూల మొక్కలు నాటించాలని సూచించారు. పార్కు సందర్శించేందుకు వచ్చిన పాఠశాల విద్యార్థులను పలకరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం అక్కడ ఉన్న క్యాంటీన్ ని పరిశీలించారు. స్వశక్తి కేంద్రాల ద్వారా ఈ క్యాంటీన్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం, డిటివో శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవిఐ రవికుమార్, తహసిల్దార్ విజయ్, ఎంపీడీవో విజయ్ కుమార్ పాల్గొన్నారు.



# ఈవీఎం గోదాంను పరిశీలించిన అదనపు కలెక్టర్

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాములను గురువారం అదనపు కలెక్టర్ లక్ష్మీ ౖ కిరణ్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ లక్ష్మి ౖ కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటి కప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, ఎన్నికల సంఘానికి సమగ్ర నివేదికను పంపిస్తున్నామని తెలిపారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవిఎం గదులను, అక్కడ భద్రత ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, ఏఓ సుధాకర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



# అచీవర్స్ లో హోలీ వేడుకలు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ కోతి రాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో హోలీ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాలుష్య, రసాయన రహిత రంగులతో హోలీ వేడుకలు జరుపుకున్నారు. హోలీ వేడుకలలో భాగంగా విద్యార్థులు తమ నృత్యాలతో అలరించారు. ఉపన్యాసాల ద్వారా హోలీ యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రసాయన సహిత రంగులను చల్లుకోవడం వలన జరిగే అనర్థాలను వివరించారు.సహజ పద్ధతిలో తయారు చేసినటువంటి రంగులను చల్లుకొని వేడుకలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి మాట్లాడుతూ హోలీ యొక్క విశిష్టతను తెలియజేసి ఆనందకరమైన హోలీ పండుగ జరుపుకునేవేళ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రంగులు పూసుకునేటప్పుడు చల్లుకొనేటప్పుడు కళ్ళను కాపాడుకోవాలని రసాయనాలతో చేసిన రంగుల కంటే సేంద్రీయ రంగులు వాడటం మేలు అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, సిబ్బంది,తల్లిదండ్రులు పాల్గొన్నాం



# హోళీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**వేడుకలకు పోలీస్ శాఖ సూచనలు సిపి గౌస్ ఆలం**

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

హోలీ పండుగను సురక్షి తంగా బాధ్యతతో జరుపుకోవాలని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. హోలీ పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా ప్రజలకు పోలీసుశాఖ తరపున కొన్ని సూచనలు జారీ చేసారు. చర్మానికి, పర్యావరణానికి హానికరం కాని సహజ రంగులను ఉపయోగించాలి.నీటి బెలూన్లు, గాజు పొడి కలిపిన రంగులు వాడరాదు. ఇతరులపై బలవంతంగా రంగులు వేయకుండా, పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవాలి. బలవంతంగా రంగులు పూయడం, శారీరక లేదా మానసిక వేధింపులకు గురిచేయడం తీవ్ర నేరంగా పరిగణించబడుతుంది.మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం మరియు చట్టవిరుద్ధం. ఈ పండుగ సమయంలో మీ అజాగ్రత్త రెండు కుటుంబాలలో విషాదం నింపవచ్చు.బైక్ రేసింగ్ లు త్రిబుల్ రైడింగ్ లు నిషేధం. ప్రజలందరూ హోలీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శాంతి భద్రతలకు బంధం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిపి తెలిపారు.



## కరీంనగర్ వార్త

# దివ్యాంగుల ప్రయోజనాల కోసం యు.డి.ఐ.డి కార్డు

**కార్డులపై దివ్యాంగులకు అవగాహన కల్పించాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

*కరీంనగర్,ప్రభాతవార్త:*



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే వివిధ రకాల ప్రయోజనాలు పొందేందుకు యు.డి.ఐ.డి కార్డు ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో యుడిఐడి కార్డులపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇదివరకే సదరం సర్టిఫికెట్ ఉన్నవాళ్లు తిరిగి యు డి ఐ డి లో దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని అన్నారు. వారికి ఆన్లైన్ నందు యు డి ఐ డి కార్డు జనరేట్ చేయబడి పోస్టులో నేరుగా వస్తుందని తెలిపారు. కొత్తగా సదరం కోసం నమోదు చేసుకోవాలనుకునే వారు మాత్రమే యూ డి ఐ డి పోర్టల్ నందు ఆన్లైన్ దరఖాస్తు చేయాలని తెలిపారు. మొత్తం 21 రకాల అంగవైకల్యం ఉన్నవారికి కార్డు జారీ అవుతుందని అన్నారు. ఆన్లైన్లో సమర్పించిన దరఖాస్తును అధికారులు పరిశీలించి, వైద్య పరీక్షలు నిర్వహించి కార్డు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్డు పోస్టులో దరఖాస్తుదారు ఇంటికి నేరుగా వస్తుందని అన్నారు. కార్డు కోసం వ్యక్తిగతంగా ఎవరైనా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఆన్లైన్ పై అవగాహన లేని వాళ్ళు మీ సేవ సెంటర్ లోనూ దరఖాస్తు సమర్పించవచ్చని సూచించారు. యూ డి ఐ డి కార్డు మంజూరు కోసం ఎవరికీ సొమ్ము చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. కార్డు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బు డిమాండ్ చేస్తే హెల్ప్ లైన్ నెంబర్ 9490881098 కు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. యూ డి ఐ డి కార్డుల పట్ల దివ్యాంగ సంఘాల నాయకులు ప్రతి దివ్యాంగుడికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, డి ఆర్ డి ఓ శ్రీధర్, డీఈవో జనార్ధన్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, మీసేవ సెంటర్ల నిర్వాహకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# కిసాన్ నగర్ లో యువకుల మధ్య ఘర్షణ

**దాడిలో గాయపడి యువకుడి తండ్రి మృతి**

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

స్మార్ట్ ఫోన్ ఇంటర్నెట్ విషయంలో ఇద్దరు యువకులు మధ్య జరిగిన గొడవ ఘర్షణకు దారితీసి ఓ వ్యక్తి మృతికి కారణమైంది. జిల్లా కేంద్రంలోని కిసాన్ నగర్ లో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నేపాల్ కు చెందిన బహదూర్ రాజు కుటుంబం బ్రతుకుతెరువు కోసం కరీంనగర్ వచ్చి కిసాన్ నగర్ లో స్థిరపడ్డారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో పనిచేసే రాజుకు మరో యువకుడు జగదీష్ కు మధ్య స్మార్ట్ ఫోన్ ఇంటర్నెట్ విషయంలో ఈ నెల 12న గొడవ జరిగింది. గొడవ దృష్టిలో పెట్టుకొని జగదీష్ గురువారం తిరిగి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కు రాగా రాజు తన తప్పును అంగీకరించి క్షమాపణ కోరాడు. అవేమీ పట్టించుకోని జగదీష్ గురువారం ఉదయం 10 గంటల సమయంలో కిసాన్ నగర్ లోని రాజు ఇంటికి వెళ్లి తన సోదరులు శంకర్ దీపక్ భారత్ కృష్ణ లతో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో రాజు అతని సోదరుడు ఆకాష్ తప్పించుకోగా రాజు తండ్రి భగత్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గాయపడిన తండ్రిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందిన రాజు తండ్రి భగత్ సాయంత్రం మృతి చెందాడు. మృతుని కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.

## ప్రతి (భవిత) విద్యార్థికి ప్రొఫైల్ సిద్ధం చేయాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాతవార్త:**

భవిత కేంద్రాలలో ప్రత్యేక విద్య నేర్చుకుంటున్న ప్రతి దివ్యాంగ విద్యార్థికి ప్రొఫైల్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాలోని భవిత కేంద్రాల్లో పనిచేస్తున్న ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లతో గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు మంజూరు చేసే యూ డి ఐ డి కార్డుల పట్ల భవిత విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రత్యేక విద్యను అభ్యసించే ఉపాధ్యాయులు అన్ని భవిత సెంటర్లను సందర్శించాలని ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులు తమ పనులు తాము చేసుకునే విధంగా నేర్పించాలని సూచించారు. భవిత కేంద్రాలకు కావలసిన ప్రత్యేక వస్తువులు, ఆట పరికరాలు, సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. అందుకు సంబంధించి కావాల్సిన అవసరాల వివరాలు సమర్పించాలని పేర్కొన్నారు. మేనరిక వివాహాల అనర్థాలు, గర్భిణిగా ఉన్నప్పుడు టీఫా స్కాన్ వల్ల కలిగే ప్రయోజనాలను గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భవిత కోఆర్డినేటర్ ఆంజనేయులు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఐ.ఈ.ఆర్.పిలు, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు




## పారమితలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సంబరాలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల విగమ (వీడ్కోలు)అనే పేరు తో సంబరాలు ఆనందంగా అట్టహాసంగా గురువారం నిర్వహించారు. ఈ వేడుకలను పారమిత విద్యా సంస్థల డైరెక్టర్స్ అనుకర్ రావు, వినోద రావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ముఖ్య అతిది గా పారమిత విద్యా సంస్థ అధినేత ఇ ప్రసాద్ రావు పాల్గొని ప్రసంగిస్తూ పలు సూచనలు విద్యార్థులకు చేశారు. భవిష్యత్తులో ఏ విధంగా సమాజంలో ప్రత్యేక స్థానం ఏర్పరుచుకోవాలో తెలిపారు. సుమారు పదకొండు సంవత్సరాలుగా పారమిత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇక ముందు మెదిలే తీరులో పారమిత పాఠశాల క్రమశిక్షణ ప్రతిబింబించాలని తెలియజేశారు.విద్యార్థులు వారి పాఠశాల విద్యను పారమిత విద్యాసంస్థలో అభ్యసించి ఉన్నత విద్యాభ్యాస కోసం పాఠశాలను వదిలి వెళ్తున్నందుకు వారి జ్ఞాపకాల మధురానుభవాలను నెమరు వేసుకుంటూ ఒకింత బాధ పడ్డారు.అత్యుత్తమ ప్రతిభ గల ఉపాధ్యాయ బృందం బోధనతో విషయ పరిజ్ఞానం, నైతిక విలువలు అలవర్చుకొని వారిని ఆదర్శంగా తీసుకుంటూ జీవితంలో మరో అడుగు ముందుకు వేసి, రాబోయే బోర్డు పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యాసంస్థకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. వీడ్కోలు కార్యక్రమము ఆధ్యంతము ఆనందభరితంగా ఉల్లాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్సులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో పారమిత డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, రాకేష్, అనుకర్ రావు , టి యస్వి.రమణ, వినోదరావు, వి.యు.యం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయు డు బాలాజీ, ప్రశాంత్, కవిత , శ్రీకర్, శర్మిష్ఠ, ప్రోగ్రాం హెడ్ గోపి కృష్ణ,కో ఆర్డినేటర్ శ్రీనాథ్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు



## ఉలిక్కి పడిన వాహన దారులు...

### గ్రానెట్ బండ జారి కింద పడింది....

### గడిచిన రెండు నెలల్లో ఇది రెండవ సంఘట

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామ స్టేజి సమీపంలో గురువారం రోజున సాయంత్రం సమయంలో బొమ్మనపల్లి క్వారీ నుండీ భారీ గ్రానెట్ బండ లోడ్ తో కరీంనగర్ వైపు వెళ్తున్న టీ ఎస్ 02 యూబి 8907 నెంబర్ గల లారీ డ్రైవర్ నిరక్ష్యం వలన బండ రాయి జారి కిందపడిన సంఘటన చూసిన వాహన దారులు ఉలిక్కి పడ్డారు. లారీ పక్క నుండి వెళుతున్న ద్విచక్ర వాహనదారులు ఆమ్మో అని ఊపిరి పీల్చుకున్నట్లు చిన్న ముల్కనూర్ గ్రామస్తుడు పందిపెల్లి రమేష్ తెలిపాడు. సంఘటన ను ప్రత్యక్షంగా చూసిన రమేష్ మాట్లాడుతూ చిగురుమామిడి దాటిన తరువాత లారీ డ్రైవర్ తన వాహనాన్ని అజాగ్రత్తగా నడుపుకుంటూ వస్తున్నాడని సీతారాంపూర్ స్టేజి సమీపంన గల క్రాసింగ్ వద్ద కు రాగానే లారీ అదుపు తప్పిందని లారీ ముందు భాగం వెనుక భాగం రెండుగా విడిపోవడం తో లారీ లో ఉన్న గ్రానెట్ బండ రాయి జారి పెద్ద శబ్దం తో రోడ్డుపైన పడిందని, ప్రమాదం మాత్రం తప్పిందని వాహన దారులు ప్రభాత వార్తతో అంటున్నారు. గత రెండు నెలల కిందట కూడా ఇదే రోడ్డు పై పాంబండ హనుమాన్ ఆలయ సమీపంలో కూడా లారీ లో నుండి గ్రానెట్ బండరాయి కింద పడి ప్రమాదం తప్పిన సంగతి తెలిసిందే. అసలు ఈ రోడ్డు మీద కనీస నిబంధనలు పాటించకుండా, వేళా పాళా లేకుండా ఇష్టారాజ్యాంగా గ్రానెట్ బండలు తీసుకెళ్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. లారీ సామర్థం, పర్మిట్, పర్మిషన్ లేకుండానే వ్యాపారస్తులు లక్షలాది రూపాయల వ్యాపారం చేసుకుంటున్నారని అంటున్నారు. అధికారులు కనీస తనిఖీలు చేయడం లేదని, ప్రాణ నష్టం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. సంఘటన స్థలం లో లారీ ముందు భాగం, వెనుక భాగం, గ్రానెట్ బండ రాయి మూడు వేర్వేరుగా పడి ఉన్న దృశ్యాలు భయానకాన్ని కలిగించాయి.



## ముల్కనూరు మోడల్ స్కూల్ లో ఉడాన్, విక్టరీ వైబ్స్ సాంస్కృతిక కార్యక్రమాలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు లో గల మోడల్ స్కూల్లో ఉడాన్, విక్టరీ వైబ్స్ శీర్షిక గా విద్యార్థులు పాఠశాలకు కృతజ్ఞతా భావంతో విక్టరీ వైబ్స్ కార్యక్రమాన్ని గురువారం రోజున నిర్వహించారు.10వ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్తూ 9 తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో 10వ తరగతి అనునది ఒక ముఖ్యమైన సోపానంగా భావించబడుతుందని, 10 వ తరగతిలో మంచి మార్కులు సాధించి అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ విద్యార్థులను కోరారు.9వ తరగతి, పదవ తరగతి విద్యార్థులు కలిసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అటల్ టింకరింగ్ ల్యాబ్ ఒకేషనల్ కోర్సులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని మంచి భావి భారత పౌరులుగా రూపొందాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు




# హుజూరాబాద్ వార్త

## ఘనంగా కవిత జన్మదిన వేడుకలు..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో బిఆర్ఎస్



విద్యార్థి విభాగం నాయకుల ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులను గురువారం పంపిణీ చేసారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఒక మహిళ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తనదైన శైలిలో పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన మహిళ కల్వకుంట్ల కవిత అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గత 10సంవత్సరాలు చూసుకున్నారని, ఈ సంవత్సరం పదోవ తరగతి పరీక్షల నిర్వాణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడవల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం కేకు కట్ చేసి ఇలాంటి పుట్టిన రోజులో మరెన్నో జరుపుకుంటూ ఎన్నో పదవులు అధిరోహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు కొమ్ము నరేష్, జువాజి అనిల్, వేల్పుల శ్రీకాంత్, చింతల కౌశిక్, పాతకాల అజయ్, ఒల్లాల శ్రీకాంత్, యండి రహ్మాన్, సంపత్, నాగరాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆనందం.. ఐక్యత కలగల్పిన రంగుల పండుగ.. హోళీ

**జాగ్రత్తలు పాటించాలి.. గీత దాటితే చర్యలు తప్పవు.. ఎసిపి శ్రీనివాస్‌జీ**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

హోళీ పండుగ పర్వదినాన్ని యావత్ భారతదేశంలో ప్రజలు ఆనందంతో, ఐక్యత కలగల్చిన రంగుల పండుగను సంతోషంగా జరుపుకుంటారని హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాస్‌జీ అన్నారు. ఈ పండుగను స్త్రీలు, పురుషులు పిల్లలు ఎవరైన న్యాచురల్ కలర్స్ తో పండుగ జరుపుకోవాలని ఆరోగ్యంతో పాటు ప్రకృతి వాతవారణాన్ని కాపాడుకోవాలని తగినన్న జాగ్రత్తలు పాటించాలని ఎసిపి శ్రీనివాస్‌జీ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో మద్యం సేవించి, ద్విచ క్రవాహానాలు నడిపితే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పరిచయంలేని వ్యక్తులపై, దారిన వెళ్లే వారిపై రంగులు చల్లితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎసిపి శ్రీనివాస్‌జీ



హెచ్చరించారు. సహజమైన రంగులతో ఆడుకోవాలే తప్ప, కెమికల్ కలర్స్ వాడితే ఆరోగ్యమైన సమస్యలు తలెత్తుతాయన్నారు. డివిజన్ పరిధిలో హోటళ్లు, బిర్యానీ సెంటర్లు రాత్రి 10గంటల లోపే మూసివేయాలని ఆయన సూచించారు. పబ్లిక్ కూడళ్ల వద్ద రంగులు చల్లుతూ ఇతరులకు ఇబ్బంది కల్గించవద్దన్నారు. ద్విచక్ర వాహానాలతో గుంపులు గుంపులుగా తిరగడం నిషేదమన్నారు. శుక్రవారం ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు శాంతి భద్రతల దృష్ట్యా పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎసిపి శ్రీనివాస్‌జీ వెల్లడించారు. హోళీ పండుగను అందరు



శాంతియుత వాతవారణంలో సంతోషంగా జరుపుకోవాలని ఎసిపి శ్రీనివాస్‌జీ విజ్ఞప్తి చేసారు. ముఖ్యంగా హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండల కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకున్నట్లు ఎసిపి శ్రీనివాస్‌జీ వెల్లడించారు.

# మచ్చ లేని నాయకుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

**కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఎలాంటి మచ్చలేని నాయకుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రామగుండంను అభివృద్ధి దిశలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ పరుగులు పెట్టిస్తున్నారని, ఇప్పటికే ఈ ప్రాంతంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఇంటిగ్రేటెడ్ హాల్, డివిజన్‌కు ఒక కోటి నిధులను తెప్పించారని అన్నారు. అలాగే సింగరేణి యాజమాన్యాన్ని ఒప్పించి 15 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పూనుకున్నారని తెలిపారు. ప్రజలకు అవసరమైన పనులు చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఓ వైపు మాజీ ఎమ్మెల్యే చందర్, మరో వైపు బిఆర్ఎస్ నేత కౌశిక హరి అవంతరాలు సృష్టిస్తూ ప్రజలను గంధరగోళానికి గురి చేయాలని చూస్తున్నారని, వారిద్దరూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తే నమ్మడానికి ఎవ్వరూ లేరని వారిద్దరిని అన్నారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ అభివృద్ధి కోసం నియోజకవర్గానికి వందల కోట్ల నిధులు తెప్పిస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు. గతంలో బొందల గడ్డగా మారిన నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. మరోసారి ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# ఘనంగా టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను టిబిజికెస్ ఆర్జీ 2 ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో వేడుకలను చేపట్టారు. ఓసిపి 3 కృషి భవన్, బేస్ వర్క్ షాపులలో జరిగిన కార్యక్రమాలకు టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాతీయ కార్మిక సంఘాల వైఫల్యం వల్ల 3400 మంది డిపెండెంట్ ఉద్యోగాలకై సంవత్సరాలుగా వేచి చూస్తున్న పరిస్థితులలో ప్రభుత్వంతో మాట్లాడి ఒకే దఫా అందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేశారని, గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు 20 లక్షల మ్యాచ్ గ్రాంట్, నాచురల్ డెత్ ఆన్ డ్యూటీలో చనిపోయిన కార్మికులకు 15 లక్షలు చెల్లించే విధంగా ఒప్పందం చేసుకోవడం, కారుణ్య నియామకాల ద్వారా 14000 మందికి నూతన ఉద్యోగాల కల్పన, ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 4800 ఉద్యోగాలు, మహిళా డిపెండెంట్‌లకు ఉద్యోగ అవకాశాలు, ప్రాఫిట్ షేర్ 16 నుండి 32 శాతం వరకు పెరుగుదలలో కల్వకుంట్ల కవిత పాత్ర ఎంతో ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో కల్వకుంట్ల కవిత మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్ర మంలో నాయకులు అబ్బు శ్రీనివాస్ రెడ్డి,



మామిడి తిరుపతి, అనిల్ రెడ్డి, నరేందర్, బురికి రమేష్, రవి, సాగి వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, కత్తుల రాజయ్య, తిరుపతి, కుమారస్వామి, రాజేశం, దేవేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, నాగార్జున, గుర్రాల లక్ష్మణ్, మల్లికార్జున్, బండారి రాజేశం, రామ్ రెడ్డి, ఐలయ్య, బండి రాజేష్, పుట్ట ప్రభాకర్ తదితరులున్నారు.

# పారిశుద్ధంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**డి ఎల్ పి ఓ వేణుగోపాల్**

**ప్రభాతవార్త ఎలిగేడు:**



గ్రామాల్లో పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిరక్ష ్యంల్ల చేస్తే సహించేది లేదని పెద్దపెల్లి డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్ అన్నారు గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎలిగేడు మండలంలోని సుల్తాన్పూర్ ముప్పిరి తోట ఎలిగేడు లోక పేట గ్రామాల్లో పర్యటించి స్పెషల్ డ్రైవ్ను పరిశీలించారు వేసవిలో నీటి సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు పైప్ లైన్ లీకేజీలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు సిగ్రిగేషన్ షెడ్యూలను పరిశీలించి వాడకంపై పలు సూచనలు చేశారు గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి గ్రామాల్లో జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు వీరి వెంట ఎంపీడీవో భాస్కరరావు ఎంపీఓ హారిఫు హుస్సేన్ పంచాయతీ కార్యదర్శులు అంజలి శ్రావణ్ కుమార్ మసిరుద్దీన్ లతోపాటు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# పుస్తె మట్టెల అందజేత

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన యువతి హారిక వివాహం జనగామలోని శ్రీ త్రిలింగ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో గురువారం జరిగింది. ఆ యువతి వివాహానికి గోదావరిఖని జిఎం కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగి తిమ్మయ్యగారి క్రాంతి కుమార్ రెడ్డి పుస్తె మట్టెలు, పెళ్లి వస్త్రాలను అందజేశారు. పుస్తె మట్టెలు, పెళ్లి బట్టలు అందజేసిన క్రాంతి కుమార్ రెడ్డికి యువతి హారిక, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పలు పాఠశాలలు సందర్శించిన ఎంఈఓ

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలంలోని జెడ్పీహెచ్ఎస్,తేలుకుంట జెడ్పి హెచ్ఎస్, వడుకాపూర్ పాఠశాలల్లో ట్వినింగ్ అఫ్ స్కూల్స్ కార్యక్రమంలో యూపిఎస్ చర్లపల్లి,యూపీఎస్ నాగులపల్లి పాఠశాలవిద్యార్థులు ట్వినింగ్ అఫ్ స్కూల్స్ లో భాగంగా జెడ్పి హెచ్ఎస్ తేలుకుంట పాఠశాలను,యూపిఎస్ కాచాపూర్,యూపిఎస్ వెంకట్రావుపల్లి పాఠశాలల విద్యార్థులు జెడ్పీహెచ్ఎస్ వడుకా పూర్ పాఠశాలని సందర్శించారు.సమీపంలోని అభివృద్ధి చెందిన మరొక ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడి లైబ్రరి,కంప్యూటర్స్, సైన్స్ ల్యాబ్, డిజిటల్ తరగతి గది భోధన,ఆటస్థలం మొదలగునవి పరిశీలించి తమ జ్ఞానాన్ని వృద్ధి చెందించుకోవడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.దీనిలో భాగంగా జెడ్పీహెచ్ఎస్ తేలుకుంట, వడుకాపూర్ పాఠశాలను సందర్శించి పాఠశాలలోని సైన్స్ ల్యాబ్ పరికరాలు,డిజిటల్ తరగతి గది బోదన,కంప్యూటర్స్,గణిత పరికరాలు,లైబ్రరీ,ఆటస్థలం, మొదలైన వాటి గురించి ఉత్సాహంగా అనేక విషయాలు నేర్చుకొన్నారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల విద్యాధికారిణి సరస్వతి,తేలుకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రవీందర్, వడుకాపూర్ ప్రదానోపాద్యాయులు రమేష్,యూపిఎస్ చెర్లపల్లి ప్రధానోపాధ్యాయులు యోగేంద్ర ప్రసాద్,నాగులపల్లి ప్రదానోపాద్యాయులు రాజశేఖర్ రెడ్డి,కాచాపూర్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# సుల్తాన్పూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ట్విన్ ఇంగ్ కార్యక్రమం

**ప్రభాతవార్త ఎలిగేడు:**

ఒక పాఠశాల విద్యార్థులను వేరే పాఠశాలకు పిలిచి ఆ పాఠశాలలో జరుగుతున్న విద్యా బోధన పట్ల ఇలాంటి వసతులు ఉన్నాయని తెలియజేసే కార్యక్రమాన్ని ట్విన్ ఇంగు కార్యక్రమం అంటారని ఎలిగేడు విద్యాధికారి నరేంద్ర చారి అన్నారు గురువారం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సమగ్ర శిక్ష పెద్దపెల్లి వారి ఆధ్వర్యంలో ఈ ప్రోగ్రాంను నిర్వహించారు విద్యార్థులకు జ్ఞాన శాస్త్ర ప్రయోగాలు గ్రంథాలయం ఐఎఫ్ఎస్సి ప్యానెల్ గణితం సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. సోలార్ సిస్టం లైబ్రరీ రూమ్ సైన్స్ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబ్ లాంటి అంశాలు ఆకట్టుకున్నాయి విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచి విద్యా బోధనపై అవగాహన కల్పించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దే లక్ష ్యంతో ట్విన్ ఇంగూ ఆఫ్ స్కూల్ లాంటి కార్యక్రమాలు కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయుడు ప్రాథమిక పాఠశాల సుల్తాన్పూర్ ప్రధానోపాధ్యాయుడు సంతోష్ రెడ్డి యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత శ్రీనివాస్ ప్రభాకర్ రావు గీత, మాజీ సర్పంచి హర్షణ పెల్లి వెంకటేశ్వరరావు లతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త

# కవయిత్రి మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**



కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు టి.కే .శ్రీనివాస్ కోరారు. రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను గురువారం సుల్తానాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టి.కే. శ్రీనివాస్ మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన గొప్ప కవయిత్రి, కుమ్మర కుల ఆడపడుచు కవయిత్రి ముల్లమాంబ 16వ శతాబ్దం కు చెందినదని అన్నారు. హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్నదని కానీ రాష్ట్రవ్యాప్తంగా కూడా మొల్లమాంబ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని టి.కే .శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్లవెల్లి ప్రభాకర్, టి.కే. రమేష్, టి.కే .సాయిలు, టి.కే. లచ్చయ్య, టి.కే .రాజేశం, టీ.కే. సత్యనారాయణ, నాంపల్లి రవీందర్, నాంపల్లి విజయ్ కుమార్, విజ్జగిరి సంజువ్, టి.కే .శ్రీనివాస్, టి.కే .రవీందర్, టి.కే .సత్యనారాయణ, రాపోలు రాజు, టీ.కే. వెంకటేష్, బొంపల్లి సంతోష్, టి.కే .వెంకటేష్, టి.కే .సంపత్ కుమార్, టీ.కే .అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి డిగ్రీ కళాశాలలో హోలీ సంబరాలు

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**



హోలీ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీవాణి డిగ్రీ కళాశాలలో ముందస్తుగా విద్యార్థులు హోలీ సంబరాలను జరుపుకున్నారు. విద్యార్థులు బ్లూ, గ్రీన్ అనే కలర్ థీమ్ ను ధరించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ విద్యార్థులకు ముందస్తు హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సహజమైన రంగులతో హోలీ జరుపుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ కలర్స్ డే యొక్క ప్రాముఖ్యతను తెలిపి కలర్స్ డే విద్యార్థుల్లో ఐక్యత భావాన్ని పెంపొందిస్తుందని, బ్లూ కలర్ శాంతికి చిహ్నమని, గ్రీన్ కలర్ ప్రకృతిని ప్రతిబింబిస్తుందన్నారు. విద్యార్థులు ఒకరికొకరు రంగులు పూసుకొని హోలీ పండుగ జరుపుకుంటూ నృత్యాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలసాని శ్రీనివాస్ ,విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



# సాగు నీటి కోసం రోడ్డెక్కిన రైతన్నలు

**కనికరం లేని కాంగ్రెస్ సర్కారుపై కర్షకుడి కన్నె**

**నీళ్లు ఇవ్వకుంటే కలెక్టరేట్ ను ముట్టడిస్తాం అని హెచ్చరిక**

*గంగాధర.. ప్రభాత వార్త*

'ఒక్క తడికి నీరిస్తే పంటలు పండేవి. నోటికాడి బుక్క నేలపాలైందని,కనికరం లేని సర్కారును మునుపెన్నడూ చూడలేదు' అంటూ పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం సాగునీళ్ల ఇవ్వడం లేదని రైతులు రోడ్డెక్కుతున్నారు.గురువారం చొప్పదండి నియోజకవర్గంకు చెందిన రైతులు, గంగాధర మండల కేంద్రం మధురనగర్ చౌరస్తా లో జాతీయ రహదారిపై ధర్నా చేశారు.ఈ ధర్నాకు మద్దతుగా చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ బయలు దేరగా ఆయనను గృహ నిర్భంధం చేసారు.నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మద్దతూ తెలుపుతూ వారితో పాటు రోడ్డుపై బైటయించేందుకు ప్రయత్నయించగా పోలీసులు చెదర గొట్టి బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసారు.ఎల్లంపల్లి నుండి నారాయణపూర్ చెరువులోకి నీటిని నింపి తద్వారా కాలువల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నీరందకపోతే దాదాపు వేలాది ఎకరాలలో పంట నష్టపోతామని రైతులు వాపోయారు.నీళ్ల వదలకపోతే కరీంనగర్ కలెక్టరేట్, ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.దాదాపు 100 మంది రైతులు పాల్గొన్న ఈ ఆందోళనను పోలీసులు జోక్యం చేసుకుని విరమింపజేశారు.నిరసన తెలిపేందుకు వెళితే అరెస్టు చేస్తారాసుంకె రవిశంకర్ముందుచూపు లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధతతో కాళేశ్వరం జలాలు సకాలంలో అందించక పోవడంతోనే రైతులకు ఈ దుస్థితి వచ్చిందని, కాళేశ్వరం జలాలు విడుదల చేస్తే కేసీఆర్కు పేరు వస్తుందన్న అక్కస్సుతో రేవంత్ రెడ్డి రైతులను అరిగోస పట్టిస్తున్నాడని మండిపడ్డారు.పదేండ్లుగా నీటి కరువును చూడలేదని, జలాశయాల్లో నీరు ఉన్నా ఇవ్వలేని దద్దమ్మ సర్కారు అంటూ మండిపడ్డారు.ఎండిన పంటలకు తక్షణమే ఎకరాకు 20 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ రోజున రైతాంగమంతా ముక్తకంఠంతో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని గట్టిగా కోరుకుంటున్నారన్నారు. ఆయన పాలనలోననే వ్యవసాయం ఒక స్వర్ణ యుగంగా మారిందని రైతులే మాట్లాడుకుంటున్నారని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చివరి ఆయకట్టు వరకు నీటి ఇస్తా అని ప్రగల్బాలు పలికాడని,ఈ రోజు అడిగితే రైతులను దాబాయిస్తున్నాడని మండిపడ్డాడు.నువ్వు మేడిపల్లి సత్యం కాదని మేడిపల్లి అసత్యం అని అన్నారు.ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే రైతులను దాబాయించడం కాదు,గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం ఇవ్వాలన్నారు.త్వరలో ఎండిపోయిన పంటలపై రైతులకు బాసటగానిలిచేందుకుకార్యక్రమం ర ూ అన్ని మండలాలను తిరిగి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మా నాయకులు హరీష్ రావు కేటీఆర్ సిద్ధమవుతున్నారని అన్నారు.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం,రైతు ఏడ్చిన రాజ్యం నిలువలేదన్నారు.కాంగ్రెస్ సర్కారు అబద్దాలతో కాలం గడుపుతోందని విమర్శించారు.రానున్న రోజుల్లో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అంటేనే తరిమితరిమి కొట్టే దుస్థితి చెచ్చుకొంటున్నారు అని అన్నారు.



# రైతులను గతంలో పట్టించుకోని మాజీ ఎమ్మెల్యే

*చొప్పదండి ప్రభాతవార్త,*

చొప్పదండి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ గతంలో ఎప్పుడు కూడా రైతులను పట్టించుకోలేదని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు ఆయన ఈ మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడారు పరిపాలన చేసిన ఐదు సంవత్సరాలలో ఏ ఒక్కరోజు కూడా రైతు సమస్యలపై స్పందించలేదని అధికారం పోయేసరికి రైతులపై కపట ప్రేమను వెలిబుచుతున్నారని అన్నారు ఆనాడు నారాయణపూర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయాలని ప్రస్తుత ఎమ్మెల్యే అప్పటి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మేడిపల్లి సత్యం ఆందోళన చేస్తేనే నీటిని విడుదల చేశారని అన్నారు ఆనాడు ఈనాడు రైతులకు అండగా ఉండేది మేడిపల్లి సత్యమేనని అన్నారు కేవలం సంవత్సరంలో రెండుసార్లు మాత్రమే తూతూ మంత్రంగా నీటిని విడుదల చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు నియోజకవర్గంలోని ఏ ఒక్క రైతు కంట కూడా కన్నీరు రాకుండా మేడిపల్లి సత్యం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు బిఆర్ఎస్ నాయకులకు అధికారం కోల్పోవడంతో పిచ్చెక్కి విచిత్రంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు రైతులను ఆనాటి ప్రభుత్వం మోసం చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలిచి కన్నీళ్ల తుడుస్తుందని అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో గత ప్రభుత్వం లక్షల కోట్లు దండుకున్న విషయం తెలంగాణ ప్రజానీకానికి తెలుసు అని అన్నారు అభివృద్ధి అంటేనే మేడిపల్లి సత్యమని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ రంగు కనుమరుగవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు



## అంగనవాడి కేంద్రంలో ముందస్తు హోలీ వేడుకలు

*మల్యాల, ప్రభాతవార్త*

హోలీ పండుగ సందర్భంగా మల్యాల మండలం లోని ముత్యంపేట మూడవ అంగన్వాడి కేంద్రంలో గురువారం ముందస్తు హోలీ పండుగను అంగన్వాడి టీజర్ తాళ్ల శోభ రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సాంప్రదాయ రీతిలో హోలీ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ కేంద్రంలో చిన్నారులకు రంగోలి నిర్వహించారు,



## ఉరి వేసుకుని ఇంటర్మీడియట్ విద్యార్థి ఆత్మహత్య

*చ్యొప్పదండి ప్రభాతవార్త,*

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన ఒక ఇంటర్మీడియట్ విద్యార్థి వార్షిక పరీక్షల్లో ఫెలవుతానని భయంతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది ఈ మేరకు చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష అందించిన వివరాల ప్రకారం రుక్మాపూర్ కు చెందిన పూసల రోహిత్ అనే ఇంటర్మీడియట్ విద్యార్థి కరీంనగర్ లోని ఒక కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు వార్షిక పరీక్షలలో ఫెయిలవుతానని మానసిక ఇబ్బందులకు గురయ్యేవారని మృతుని తల్లి కవిత చెప్తూ ఉండేవాడు వి నేపథ్యంలో ఈ నెల 12న అర్ధరాత్రి 12 గంటల వరకు రోహిత్ చదువుకుంటున్నాడని కుటుంబీకులు అనుకున్నారు కానీ 13న ఉదయం తెల్లవారుజామున మూడు గంటల 30 నిమిషాలకు మృతుడి పెద్దమ్మ రావుల అరుణ నిద్ర లేచి చూడగా ఇంటిముందు రేకుల వరండాలో చీరతో ఉరి వేసుకొని వేలాడుతూ ఉన్నాడు ఈ విషయాన్ని కుటుంబీకులకు ఇతరులకు తెలిపారు మృతుని తల్లి కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు పోస్టుమార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు

## కొడుకుల భూ తగాదా తో మనస్తాపం చెంది వృద్ధురాలు మృతి

*చొప్పదండి ప్రభాతవార్త,*



చొప్పదండి పట్టణానికి చెందిన ఒక వృద్ధురాలు తన కొడుకుల భూ తగాదా తో మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చొప్పదండి పట్టణంలో చోటుచేసుకుంది ఈ మేరకు చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష అందించిన వివరాల ప్రకారం చొప్పదండికి చెందిన తాళ్లపల్లి అమృతవ అనే వృద్ధురాలు తన కొడుకులు భూ వివాదాలలో ఉండటం వల్ల మనస్థాపం చెంది ఇంట్లో ఉన్న ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది స్థానికులు చూసి తన చిన్న కుమారుడైన తాళ్లపల్లి సంతోష్కు సమాచారాన్ని అందించగా ఆయన కరీంనగర్ నుండి వచ్చి చూసేసరికి తల్లి అమృత మృతి చెందింది ఆయన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతురాలని పోస్టుమార్టం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## ఘనంగా ఆదర్శ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

*చొప్పదండి ప్రభాతవార్త,*




మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల వార్షికోత్స వ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా తొమ్మిది పది తరగతుల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా ఆదర్శ ప్రిన్సి పల్ నిమ్మల సుధాకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రణాళికబద్ధంగా చదువుకొని విద్యా రంగంలో రాణించాలని సూచించారు పదో తరగతిలో మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు మండల నోడల్ అధికారి పి మోహన్ జిల్లా పరిషత్ బాలికల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ ఎలగందుల ఆదర్శ పాఠశాల ప్రిన్సి పల్ కే శ్రీనివాస్ రుక్మాపూర్ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ పలువురు విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## గీర్వాణి లో ముందస్తుగా హోళి సంబరాలు

*చొప్పదండి ప్రభాతవార్త,*



పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో ఘనంగా హోళి సంబరాలను ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగలలో హోళి పండుగ ఒకటని, ఈ పండగను ప్రేమ, ఐక్యత సంతోషానికి సంకేతంగా భావిస్తారని, చిన్న పెద్ద తేడా లేకుండా పరస్పరం అందరూ ఒకటనే భావంతో రంగులు జల్లుకుంటూ ఆనందంగా జరుపుకుంటారని హోళి పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థులందరూ రంగులు జల్లుకుంటూ ఆనందంగా ఆటపాటలతో ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన, అనూష, వనజ, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రపంచ కిడ్నీ దినోత్సవం వేడుకలు

*కోరుట్ల, ప్రభాతవార్త*

కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏరియాస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీత ఆధ్వర్యంలో డయాలసిస్ రోగులచే కేక్ కట్ చేయించి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కిడ్నీ సంరక్షణ గురించి రోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వినోద్ కుమార్ , శ్రీనివాస్, గంగాధర్. ఆరోగ్య మిత్ర కర్నె శ్రీనివాస్, డయాలసి స్ ఇంచార్జ్ రామకృష్ణ, టెక్నీషియన్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చట్టం వచ్చే వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయవద్దు

- సిఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి
- ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ యెలగందుల బిక్షపతి
- 3వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం వచ్చే వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయవద్దని ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ యెలగందుల బిక్షపతి డిమాండ్ చేశారు. కొనరావుపేట మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ కొమ్ము రాజశేఖర్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ అమలు చేయకుండా సిఎం రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేస్తున్నాడని, నిండు అసెంబ్లీ సాక్షిగా సిఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయక ముందే గ్రూప్ 1, 2, 3లతోపాటు ఇతర అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న ప్రభుత్వం వాటిని వెంటనే వాయిదా వేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడు తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు కొమ్ము రాజశేఖర్ మాదిగ, చెప్యాల రాజు మాదిగ, చెప్యాల రాజు మాదిగ పెద్ద, కొమ్ము రాజు మాదిగ, ప్రశాంత్ మాదిగ, బట్టు రవీందర్ మాదిగ, చిట్యాల దేవరాజు మాదిగ, పరి ప్రణయ్ కుమార్ మాదిగ, బొడ్డు సంపత్ మాదిగ, కొమ్ము తిరుపతి మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టిమల్ల,లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, అక్కినపల్లి రవి మాదిగ, లింగంపల్లి రాజయ్య మాదిగ, అక్కెనపల్లి సురేష్ మాదిగ తదితరులున్నారు.

## ఆశా వర్కర్‌ను అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



జగిత్యాల జిల్లాలో ఆశా వర్కర్‌ను అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని కొనరావుపేట మండల పిహెచ్‌సి ఆశావర్కర్స్ అధ్యక్షురాలు డి.వరలక్ష్మి డిమాండ్ చేశారు. ఆశా వర్కర్‌పై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ కొనరావుపేట మండలంలోని పిహెచ్‌సి ఆశా వర్కర్లు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్‌ను అత్యాచారం ఘటనను తీవ్రంగా ఖండిస్తూ నిందితునికి కఠిన శిక్ష విధించాలని, ఇక ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొనరావుపేట పిహెచ్‌సి ఆశావర్కర్స్ ఉపాధ్యక్షురాలు జి.జమునతోపాటు మండలంలోని ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ ను పరామర్శించిన మనోహర్ రెడ్డి

చందుర్తి,మార్చ్13: ప్రభాతవార్త:



చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన కేడీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ జలగం కిషన్ రావు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా కాలుకు గాయం కావడంతో గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు,ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బండారి శేఖర్ తల్లి అనారోగ్యంతో మృతిచెందగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు ఏనుగుల శ్రీనివాస్, దప్పుల అశోక్, మాజీ సర్పంచ్ చిలుక అంజి బాబు, లక్ష్మణ్ రావు ,గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల ఎల్లయ్య,లు ఉన్నారు.

## పట్టుదలకు విజయం దాసోహం

చందుర్తి,మార్చి 13: ప్రభాతవార్త:



ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగ సాధన కత్తి మీద సాము లాంటిదే. కానీ పట్టుదలకు శ్రమ తోడైతే సాధించలేనిది ఏది లేదని నిరూపించారు ఆ యువతులు. మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పెరుక అనుపమ, బీటెక్ పూర్తి చేసి అసిస్టెంట్ ఇంజనీర్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించగా, రాపెల్లి స్వాతి టి జి బి బ్యాంకులో ప్రొబిషన్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు.నిరుపేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వీరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి పలువురికి ఆదర్శంగా నిలవగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బైరగోని రమేష్ శాలువాతో సత్కరించి అభినందించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## చందుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏఎస్పీ

చందుర్తి,మార్చి 13: ప్రభాతవార్త:



చందుర్తి పోలీస్ స్టేషన్ ను గురువారం వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.స్టేషన్ లోని పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ భద్రతను పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సిబ్బంది పనితీరు,సమస్యలపై ఆరా తీశారు.ప్రజా ఫిర్యాదులో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా సుదర్శన హోమం

చందుర్తి మార్చి 13 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అధ్యయన బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా 5 వ రోజు సుదర్శన హోమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంత చార్యుల ఆధ్వర్యంలో హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆలయంలో ఉదయం నిత్యారాధన, నివేదన, ధ్వజారోహణ, పూర్ణాహుతి కార్యక్రమాలు,బలిహరణ తీర్థ ప్రసాదన కార్యక్రమాలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొండ లక్ష్మణ్ గౌడ్, మల్యాల గంగ నర్సయ్య, మద్దిరాల సత్యనారాయణ, కుమ్మరి దయాకర్ దంపతుల తోపాటు బుర్ర శ్రీనివాస్ గౌడ్, అంబాల శ్రీకాంత్ అర్చకులు పరంకుశ చార్యులు, అఖిల్ భరద్వాజ్, చైతన్య చార్యులు తోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు శుక్రవారం రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు తెలిపారు.

## కనగర్తి జడ్పిహెచ్‌ఎస్‌లో ఘనంగా ఫేర్వల్ డే

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని కనగర్తి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ గురువారం ఫేర్వల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు కష్ట పడి చదువుకోవాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ భూమి రెడ్డి, నాయకులు బాపిరెడ్డి లక్ష్మారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేసిన రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో 10వ తరగతి విద్యార్థులకు రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు రోమాల ప్రవీణ్ విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు మరియు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి గ్రామంలో రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను మెచ్చుకున్నారు, జరగబోయే పదవ తరగతి పరీక్షలలో అత్యధిక జీపీఏ సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాములు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**-స్కానింగ్ సెంటర్‌ల తనిఖీ**

**-మాతా శిశు సంరక్షణ**

**అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారంలింగ నిర్ధారణ చేసి పుట్టే పసిపాప ఆడపిల్ల నా మగ పిల్లవాడా అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జగిత్యాల ఆర్డిఓ శ్రీ ఏ మధుసూదన్ గారితో కలిసి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి మరియు పాత స్కానింగ్ సెంటర్స్ రెన్యువల్ కొరకు దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్లను, ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు స్కానింగ్ సెంటర్లలో పేషంట్ల సౌలభ్యం కోసం కనీస వసతులు , వెంటిలేషన్ సౌకర్యం ,వెయిటింగ్ హాల్ , నిబంధనల ప్రకారం ఉన్నాయా అని చూశారు.స్కానింగ్ మిషన్స్ మరియు డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని సరిపోల్చారు. నిబంధనలకు లోబడి అన్ని సక్రమంగా ఉన్నట్లయితే ఆయా కేంద్రాల దరఖాస్తులను అనుమతి కొరకు సిఫారస్ చేస్తామని ఆర్డిఓ మధుసూదన్ గారు తెలిపారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు , ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరిచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, హెల్త్ సూపర్వైజర్ ఇండివర శ్యామ్ పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

మంథని ప్రభాతవార్త:



శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గుమ్మనూరు గ్రామ ప్రజలు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా గుమ్మునురు గ్రామ పంచాయితీ కి 12,50,000/ రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిదుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు గురువారం గమ్మునూరు గ్రామ ఎస్సీ కాలనీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ పాలాభిషేకం చేయడం జరిగింది.రానున్న రోజులలో ఇంకా ఇంకా గ్రామాల అభివృద్దే ధ్యేయం గా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు అని కోరుకుంటూ, ఈ కార్యక్రమం లో గ్రామ యూత్ అధ్యక్షులు భందెల ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామశాఖ కార్యదర్శి పత్తి స్వామి, కార్యకర్తలు బర్ల మొగిలి, చేరుకుతోట ఓదెలు, బందేలా శంకర్,జంజర్ల శ్రీనివాస్, పత్తి ఓదెలు, వేల్పుల శేఖర్, గ్రామస్తులు మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో గురువారం రోజున పొలం బాట కార్యక్రమం సిఎండి కర్నాటి వరుణ్రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఈ కే.మాధవరావు ,డిఈ డి.తిరుపతి అదేశానుసారం టి.విజయ్ గోపాల్ సింగ్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్,పీ.హరీష్ అసిస్టెంట్ ఇంజనీర్,కే.జునేష్ సబ్ఇంజనీర్,లైన్ ఇన్స్పెక్టర్ జీ. ప్రవీణ్ కుమార్,లైన్ మెన్ కే. సంపత్ ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో జరిగింది.దానిలో భాగంగా 63 కెవిఎ అదనపు ట్రాన్స్ఫార్మర్ ను ఏడిఈ ఏర్పాటు చేసారు.దీనిలో భాగంగానే పెంట లచయ్య,కల్లెం దామోధర్ రెడ్డి,గడ్డం మల్లారెడ్డి,గుమ్మడి రాజిరెడ్డి అనే రైతులు.సిఎండి కర్నాటి వరుణ్రెడ్డి,ఎస్ఈ కే.మాధవరావు,డిఈ డి.తిరుపతి లకు కృతజ్ఞతలు తెలుపుతూ ఏడిఈ,ఎఈ,సబ్ ఇంజనీర్ లనురైతులు సత్కరించారు.ఈ సందర్భంగా ఏడిఈ మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ ప్రైవేటు వ్యక్తులను ఫ్యూజ్ మార్చడానికి తీసుకెళ్ళొదని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఏ పనైనా స్టాఫ్ కు ఫోన్ చేసి చెప్పాలని తొందర పడొద్దని సలహా ఇచ్చారు.వినియోగదారులు గాని,విద్యుత్ సిబ్బంది గాని ఎవ్వరూ ప్రమాదాల బారిన పడొద్దని,అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలని సూచించారు.రైతులు మోటార్ల దగ్గర ఇనుప బాక్సలు వాడ వద్దని, పీవీసి బాక్స్ లు వాడాలని కోరారు. స్టార్టర్ దగ్గర సర్వీస్ వైర్ లను కొత్తవి వాడాలని, వైర్లు కట్ అయితే ఇన్సులేషన్ టేప్ వేసి జాగ్రత్తలూ తీసుకోవాలని కోరారు. స్టాఫ్ కు కూడా ప్రమాదాలు జరగకుండా ఉండటానికి ముందు జాగ్రత్తలూ గురించి తెలియజేశారు.జూలపల్లి సెక్షన్ స్టాఫ్ అందరూ యల్. టీ. లైన్ లో స్పేసర్స్ ను ఫేస్ నుండి ఫేస్ వైర్లులు తగలకుండా అమర్చారు.రైతులు కూడా సహాయ మందించారు.కెపాసిటర్ కుడా బిగించు కున్నందుకు ఏడిఈ టీ.విజయ్ గోపాల్ సింగ్ అభినందిచారు.

## విద్యుత్ అంతరాయం కలగకుండా కొత్త లైన్ ఏర్పాటు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని ఓదెలకు అలాగే కనగర్తి సబ్ స్టేషన్ లకు సుగ్లాంపల్లె నుండి 33 కెవి విద్యుత్ సప్లై అయ్యేది అలాగే పోత్కపల్లి సబ్ స్టేషన్కు విద్యుత్ సప్లై అయ్యే సమయంలో నిరంతరం సాంకేతిక లోపంతో విద్యుత్ సప్లై అయ్యేది పోత్కపల్లి సబ్ స్టేషకు విద్యుత్ కనెక్టివ్ ఎలాంటి అంతరాయం జరగకుండా సాంకేతిక సమస్యను దృష్టిలో పెట్టుకొని ఏడు కిలోమీటర్ల నూతన లైన్ను కాల్వ శ్రీరాంపూర్ నుండి పోత్కపల్లికి అనుసంధానం చేస్తూ నూతన విద్యుత్ లైన్ను గురువారం ఏర్పాటు చేశారు, ఈ పనులను ఎస్ఇ మాధవరావు సౌత్ సెంట్రల్ రైల్వే ట్రాక్ మిషన్ సెల్ సీఈ అశోక్ కుమార్తో కలిసి పరిశీలించారు. అలాగే వేసవిలో ఏర్పడబోయే లోవోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు నూతన సింగల్ ఫేస్ విద్యుత్ నియంత్రికలను ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో ఏఈ మోహన్ నాయక్,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రాజయ్య, లైన్మెన్ రాజకుమార్, జేఎల్ఎం సాయిచంద్ సిబ్బంది పాల్గొన్నారు

## మండల సమైక్య నూతన కమిటీ ఎన్నిక

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ఐకెపి భవనంలో మల్లికార్జున మండల సమైక్య నూతన పాలకవర్గ సభ్యులను జిల్లా సహకార కార్యాలయ అధికారి ఇమ్రాన్ మరియు ఎన్నికల అధికారి క్యాదశి రజిత ఆధ్వర్యంలో మండల సమైక్య నూతన పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు మండలంలోని గ్రామ సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు సంగం అధ్యక్షురాలుగా ఆలేటి స్వప్న బాయమ్మపల్లి, కార్యదర్శిగా పోషవేని అనూష ఓదెల,కోశాధికారిగా జంగ అనూష కొలనూర్ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఏపిఎం లతా మంగేశ్వరి, సీసీలు శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య,విజయ,రాజకుమారి,అకౌంటెంట్ భవాని,ఆపరేటర్ పవన్ కుమార్ లతో పాటు అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు మరియు కార్యదర్శులు పాల్గొన్నారు

# మంథని వార్త

## మాజీ ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ

మంథని ప్రభాతవార్త:



మంథని మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సతీష్ తండ్రి ఇనుముల శంకరయ్య గత నెల 12 న ఆకస్మికంగా మృతి చెందిన గురువారం పెద్ద పల్లి మాజీ ఎం. పి. డ్కాక్టర్ చెలిమల సుగుణ కుమారి సతీష్ కుటుంబాన్ని పరామర్శించారు మృతికి గల కారణాలు తెలుసుకొన్నారు అనంతరం శంకరయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం. పి తో పాటు డాక్టర్ మార్వాక రాజేంద్ర ప్రసాద్ మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పట్ల శ్రీనివాస్ తో పాటు సతీష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎంపిడిఓ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపిడిఓ సురేష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంకు వచ్చే పిల్లల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని, పిల్లల ఎదుగుదలపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ముత్తారం మండలం లోని మచ్చుపేట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేయగా, ఇండ్ల నిర్మాణానికి గురువారం ఎంపిడిఓ సురేష్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన మచ్చుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు.

## మాన్యశ్రీ కాన్సిరాం జయంతి సభకు తరలి రండి

బీఎస్పీ జిల్లా కార్యదర్శి కాంపెల్లి

ప్రభాతవార్త ఎలిగేడు:

బహుజన సామాజిక రాజకీయ ఉద్దండుడు బహుజన రాజ్యాధికారం ప్రదాత మాన్యశ్రీ కాన్సిరాం 91వ జయంతిని ఈ నెల 15న పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు బీఎస్పీ జిల్లా కార్యదర్శి కాంపల్లి బాబు తెలిపారు శనివారం 11 గంటలకు నిర్వహించే జయంతి కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు అన్ని విభాగాల సభ్యులు సెక్టార్ బూత్ కమిటీ సభ్యులు సానుభూతిపరులు బిసి ఎస్సి ఎస్టి అండ్ మైనార్టీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు

# ధర్మారం లయన్స్ క్లబ్ సేవలు అద్భుతం

### దిగ్విజయంగా కంటి ఆపరేషన్లు

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలంలో ధర్మారం లయన్స్ క్లబ్ సేవలు అద్భుతం. లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి, ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన. ఉచిత నేత్ర వైద్య శిబిరం ద్వారా ఎంపికైన వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించి, ఆపరేషన్ల అనంతరం ఈరోజు వచ్చిన వారందరికీ పళ్ళు అందజేసి వారి ఇండ్లకు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ లయన్ తన్నీరు రాజేందర్, రీజినల్ సెక్రెటరీ లయన్ పుచ్చకాయల మునీందర్ రెడ్డి, కార్యదర్శి లయన్ ఎండి ముజాయిద్, కోశాధికారి లయన్ కట్ట రమేష్, వైస్ ప్రెసిడెంట్ 1 లయన్ ఇప్ప మల్లేశం, లయన్ అక్కెనపల్లి చంద్రయ్య , లయన్ సామల సత్యనారాయణ పాల్గొన్నారు. ధర్మారం లయన్స్ క్లబ్ సేవలు అద్భుతం.ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ తలమక్కి రవీందర్ శెట్టి, ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం ద్వారా ఎంపికైన వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించి, ఆపరేషన్ల అనంతరం ఈరోజు వచ్చిన వారందరికీ పళ్ళు అందజేసి వారి ఇండ్లకు పంపించడం జరిగింది. ఈ కార్య



క్రమంలో రీజినల్ చైర్మన్ లయన్ తన్నీరు రాజేందర్, రీజినల్ సెక్రెటరీ లయన్ పుచ్చకాయల మునీందర్ రెడ్డి, కార్యదర్శి లయన్ ఎండి ముజాయిద్, కోశాధికారి లయన్ కట్ట రమేష్, వైస్ ప్రెసిడెంట్ 1 లయన్ ఇప్ప మల్లేశం, లయన్ అక్కెనపల్లి చంద్రయ్య , లయన్ సామల సత్యనారాయణ పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. వీరు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 14 నుంచి 16 వరకు వనపర్తి జిల్లాలో జరిగే అండర్ 14 బాలికల ఫుట్బాల్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరఫున పాల్గొంటారు.విద్యార్థుల ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు బైకనీ కొమురయ్య, మేకల సంజీవరావు ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు అభినందించడం జరిగింది.

## మెరుగైన విద్యుత్ అందించడమే లక్ష్యం

### విద్యుత్ ఎస్ ఇ సాలియా

గొల్లపల్లి ప్రభాతవార్త :





విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని జిల్లా ఎస్ ఇ సాలియా అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్రణాళిక లో భాగంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని కురుమవాడ 11 వ వార్డులో 100 కెవి విద్యుత్ నియంత్రికను గురు వారం ఎస్సీ సాలియా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్ట్యా వినియోగదారులకు మెరుగైన విద్యుత్తును అందించడం కోసం మండలంలోని అన్ని గ్రామాలలో నిరంత విద్యుత్ సరఫరా కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ మోటార్ల వద్ద కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు . అనంతరం గొల్లపల్లి సబ్ స్టేషన్ లో నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్ కంట్రోల్ రూమును ప్రారంభించారు. 11వ మాజీ వార్డు సభ్యుడు గురజాల బుచ్చిరెడ్డి, వార్డు ప్రజలు విద్యుత్ అధికారులకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ 11వ వార్డులో విద్యుత్ కొరత ఉండని నియంత్రిక లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి నియంత్రికను ఏర్పాటు చేపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కు మాజీ వార్డు సభ్యుడు ,వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ గోపికృష్ణ, సివిల్ ఏ డి ఈ అనూప్, ఏ డి ఈ వరుణ్ కుమార్ గొల్లపల్లి రాకేష్ కుమార్ ,లైన్ మెన్ గంగారాం,విద్యుత్ సిబ్బంది, మాజీవార్డు సభ్యులు గురిజేల బుచ్చిరెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా పోచమ్మ బోనాలు

వెల్గటూర్, ప్రభాతవార్త మార్చి 13 :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాకపూర్ గ్రామంలో గురువారం పోచమ్మ బోనాలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ బద్దంగా బోనం కుండలను అలంకరించి, నైవేద్యాలను వండి గ్రామంలోని ప్రతి ఇంటి నుండి డప్పు చప్పుల మధ్య మహిళలు తమ బోనాలను ఎత్తుకొని ఆలయానికి బయలు దేరారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలను ఇంటి ఆడబిడ్డలు ఎత్తుకొని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం బోనం సమర్పించి, కల్లు సాకను, యాటలు, కోళ్లను కోసి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ

ఎండపల్లి ప్రభాతవార్త:

మండలంలోని గుల్లకోట శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది, జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సాన మారుతి ఆదేశాల మేరకు ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు ప్రచార కార్యదర్శి , బుర్ర సాయికుమార్, భక్తులు అశేష జనం మధ్యలో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది, అలాగే శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన భక్తులకు ప్రచార , సమాచార కరపత్రాల ప్రచురణ కర్తలు ,సాయి ఫ్యాషన్ హౌస్ నిర్వాహకులు బెత్తపు జనార్దన్, మిట్ట అంజి, అలాగే గోడ పత్రికలు ప్రచురణ కర్త ఎస్ ఆర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ సీసీటీవీ నిర్వాహకులు దావుల రాజ్ కుమార్, అందించడం జరిగింది, కాగా శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించి సహాయ సహకారాలు అందించినటువంటి దాతలు అలాగే బ్రహ్మోత్సవాలకు పరిసర ప్రాంత భక్తులు విచ్చేసి ఆ స్వామివారి ఆశీస్సులు కరుణ కటాక్షం పొందాలని, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు కోరుతున్నారు.

## సుల్తాన్పూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ట్విన్ ఇంగ్ కార్యక్రమం

ప్రభాతవార్త ఎలిగేడు:

ఒక పాఠశాల విద్యార్థులను వేరే పాఠశాలకు పిలిచి ఆ పాఠశాలలో జరుగుతున్న విద్యా బోధన పట్ల ఇలాంటి వసతులు ఉన్నాయని తెలియజేసే కార్యక్రమాన్ని ట్విన్ ఇంగు కార్యక్రమం అంటారని ఎలిగేడు విద్యాధికారి నరేంద్ర చారి అన్నారు గురువారం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సమగ్ర శిక్ష పెద్దపెల్లి వారి ఆధ్వర్యంలో ఈ ప్రోగ్రాంను నిర్వహించారు విద్యార్థులకు జ్ఞాన శాస్త్ర ప్రయోగాలు గ్రంథాలయం ఐఎఫ్ఎస్పి ప్యానెల్ గణితం సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ప్రాథమిక పాఠశాల సుల్తాన్పూర్ ప్రధానోపాధ్యాయుడు సంతోష్ రెడ్డి యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత శ్రీనివాస్ ప్రభాకర్ రావు గీత ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచి హర్షణ పెల్లి వెంకటేశ్వరరావు లతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో గురువారం రోజున లయన్స్ క్లబ్ చార్టర్ సభ్యులు, పాస్ట్ జోన్ చైర్మన్ న్యాయవాది లయన్ గడ్డం లింగారెడ్డి పద్మ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ధర్మారంలో బీసీ కాలనీ దగ్గర ఉపాధి హామీ కూలీలకు భారీ ఉష్ణోగ్రత ఉండడున వారందరికీ దాం తీర్చడం ఎంతో పుణ్యం వారి కష్టంలో లైన్స్ క్లబ్ ఎన్నంటూ ఉండి ఉపాధి కూలీలకు దగ్గరికి వెళ్లి గుట్టల్లో వారి పనితనం వారి కష్టతనం చూసి వారందరికీ లయన్స్ క్లబ్ చాటర్ సభ్యులు గడ్డం లింగారెడ్డి పద్మ దంపతులకు పెళ్లిరోజు సందర్భంగా వారందరికీ దాహం తీర్చడం జరిగింది 85 మంది పెద్ద మనసుతో గంగారెడ్డి పద్మా అందరి దీవెనలు ఇవ్వడం జరిగింది మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని వారి దంపతులకునిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వారి చల్లంగా ఉండాలని వారికి దీవెనలు ఇవ్వడం జరిగింది. సుమారు 85 మంది మజ్జిగ ప్యాకెట్ పంపిణీ వారికి లయన్స్ క్లబ్ తరఫున ప్రత్యేక ధన్యవాదములు వారి దంపతులకు వివాహ సందర్భంగా భగవం తుడు ఆయురారోగ్యంతో చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో సెక్రెటరీ ఎండి ముజాహిద్ ట్రెజరర్ కట్ట రమేష్ మరియు లయన్ సభ్యులు అప్పనపల్లి చంద్రయ్య ధర్మారం సెక్రెటరీ రవికుమార్ ఉపాధి గుర్రం సతీష్ ఉపాధి కూలీలు లయన్ సభ్యులు పాల్గొన్నారు.

## పద్మ పాణి సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత రక్త నమూనాల సేకరణ

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని గొడిసెలపేట గ్రామంలో,పద్మపాణి సొసైటీ లింక్ వర్కర్ పద్మ ఆధ్వర్యంలో సుమారుగా గా 80 మది ఉపాధి హామీ కూలీలకు ఉచితంగా రక్త నమూనాలు సేకరించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి అలాగే పర్యావరణం వంటి అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తుంది.ఈ కార్యక్రమంలో సొసైటీ లింక్ వర్కర్ లు,పద్మ, సమీరా ,ఆశా కార్యకర్తలు సరళ ,మమత, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు గజ్జల రాజేష్,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల ప్రయోజనాల కోసం యు.డి.ఐ.డి కార్డు

**- కార్డులపై దివ్యాంగులకు అవగాహన కల్పించాలి**
**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త:





కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే వివిధ రకాల ప్రయోజనాలు పొందేందుకు యు.డి.ఐ.డి కార్డు ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో యుడిఐడి కార్డులపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇదివరకే సదరం సర్టిఫికెట్ ఉన్నవాళ్లు తిరిగి యు డి ఐ డి లో దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని అన్నారు. వారికి ఆన్లైన్ నందు యు డి ఐ డి కార్డు జనరేట్ చేయబడి పోస్టులో నేరుగా వస్తుందని తెలిపారు. కొత్తగా సదరం కోసం నమోదు చేసుకోవాలనుకునే వారు మాత్రమే యూ డి ఐ డి పోర్టల్ నందు ఆన్లైన్ దరఖాస్తు చేయాలని తెలిపారు. మొత్తం 21 రకాల అంగవైకల్యం ఉన్నవారికి కార్డు జారీ అవుతుందని అన్నారు. ఆన్లైన్లో సమర్పించిన దరఖాస్తును అధికారులు పరిశీలించి, వైద్య పరీక్షలు నిర్వహించి కార్డు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్డు పోస్టులో దరఖాస్తుదారు ఇంటికి నేరుగా వస్తుందని అన్నారు. కార్డు కోసం వ్యక్తిగతంగా ఎవరైనా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఆన్లైన్ పై అవగాహన లేని వాళ్ళు మీ సేవ సెంటర్ లోనూ దరఖాస్తు సమర్పించవచ్చని సూచించారు. యూ డి ఐ డి కార్డు మంజూరు కోసం ఎవరికీ సొమ్ము చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. కార్డు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బు డిమాండ్ చేస్తే హెల్ప్ లైన్ నెంబర్ 9490881098 కు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. యూ డి ఐ డి కార్డుల పట్ల దివ్యాంగ సంఘాల నాయకులు ప్రతి దివ్యాంగుడికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, డి ఆర్ డి ఓ శ్రీధర్, డీఈవో జనార్ధన్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, మీసేవ సెంటర్ల నిర్వాహకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# పంచాయతీ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**
**-100 ఆస్తి పన్ను వసూలు చేయాలి**
**-గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**-పంచాయతీ రాజ్ చట్టం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:





గ్రామాలలో ప్రభుత్వ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కార్యాలయంలో పంచాయతీ శాఖ పని తీరు పై పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, పన్నుల వసూలు, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ఫీజుల వసూళ్ల పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న రెసిడెన్షియల్, కమర్షియల్ భవనాలు, ఇండ్ల ఆస్తి పన్ను 100!! వసూలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో 17 రోజులు సమయం మాత్రమే ఉందని, ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను చేరుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా తక్కువ ఆస్తి పన్ను వసూలు చేసిన పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ చేశారు. ఆస్తి పన్ను చెల్లించిన వారికి వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు. గ్రామాలలో అవసరమైన చోట ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆస్తి పన్ను విలువ పెంచాలని, రీ అసెస్మెంట్ చేసి సరైన ఆస్తుల విలువ ప్రకారం పన్ను వసూలు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో వ్యాపారాల ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ సకాలంలో జరిగేలా చూడాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఎక్కడైనా వ్యాపారాలు నిర్వహిస్తే సీజ్ చేయాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ పన్ను ముందుగా వసూలు చేయాల్సి ఉంటుందని అన్నారు. గ్రామాలలో మల్టీ పర్పస్ సిబ్బంది వేతనాలు ఎప్పటికప్పుడు పంచాయతీ నిధుల నుంచి చెల్లించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పరిసరాలలో అపరిశుభ్రత అధికంగా గమనిస్తున్నామని, దీన్ని నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భవనాల పరిసరాల్లో పరిశుభ్రత పట్ల శ్రద్ద పెట్టాలని అన్నారు. రోడ్లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని, ప్రతి రోజు ప్రజల నుంచి చెత్త సేకరణ జరగాలని అన్నారు. గ్రామాలలో పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు క్లియర్ చేయాలని అన్నారు. ఆమోదించిన ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల నుంచి ఫీజు వసూలు చేయాలని, దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా చూడాలని, ప్రజలు ప్రభుత్వం కల్పించిన 25!! రిబేట్ వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ చేసుకోకపోతే ఇంటి నిర్మాణం అనుమతులు, ఇతరులకు అమ్మేందుకు ఆస్కారం ఉండదని, ఎల్.ఆర్.ఎస్. చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డి.పి.ఓ. శరిపుద్దీన్, డి.ఎల్.పి.ఓ. నరేష్, డి.టి.సి.పి.ఓ. అన్సర్, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం అభివృద్ధి కోసం కృషి చేస్తా

**ఆలయ చైర్మన్ జక్కు రవీందర్**

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి కోసం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ జక్కు రవీందర్ అన్నారు. దేవ స్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకా రోత్సవ కార్య క్రమాన్ని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవ స్థానం ఆవరణలో గురువారం నిర్వహిం చారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ఆలయ అభివృద్ధి కృషి చేస్తూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తమ వంతు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతన ధర్మకర్తల మండలి పాలన విషయంలో అది. కారులు, అర్చకులు భక్తులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

వాల్మీకి రాసిన రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి ఐదు రోజుల్లో అందరికి అర్థం అయ్యే విధంగా రచించిన మహిళా కవయిత్రి కుమ్మర మొల్లమాంబ 584 వ జయంతి వేడుకలను జగిత్యాల పట్టణ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.

## సిఎంను కలిసిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులో జరుగుతున్న సిఎల్పి సమావేశాల సందర్భంగా సిఎంను కలిసి పూలబొకే అందజేశారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో అవసరమైన నిధుల గురించి సిఎం దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులు, నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సిఎంకు తెలిపారు. ఇందుకు సిఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## మార్చి 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షి ంచారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో ,రెవెన్యూ డివిజన్ అధికారులు మధు సుధను, జివాకర్ రెడ్డి ,శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.